జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 20 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 73 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:36 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షాపై సుప్రీం ఆగ్రహం

మొక్కుబడి క్షమాపణలు అంగీకరించలేమని వెల్లడి

కల్నల్ సోఫియాపై వ్యాఖ్యలపై సిట్ ఏర్పాటుకు ఆదేశం

న్యూఢిల్లీ,మే19(ప్రజాజ్యోతి): ఆర్మీ అధికారిణి కర్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది.

మిగతా1 2లో..

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

హైదరాబాద్,మే19(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు– గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ

మిగతా 2లో..

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

## నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ

- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సీఎం రేవంత్
- నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం
- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

అమ్రాబాద్,మే19(ప్రజాజ్యోతి): నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ. 12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం మిగతా 12లో..

నల్లమల బిడ్డగా ఇక్కడ నిలబడి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగుతోంది. అచ్చంపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చాం. దాని మాట ప్రకారం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లమల డిక్లరేషన్ ప్రకటించారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి మొత్తం రూ.12,600 కోట్లతో వారి అభివృద్ధి, సాధికారత కోసం పనులు చేపడతామని తెలిపారు.



## రాష్ట్రంలో పలువురు డీఎస్పీలు బదిలీలు

77 మంది డీఎస్పీల బదిలీలు

కొందరికి కొత్త పోస్టింగులు కేటాయింపు

బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు

హైదరాబాద్,మే19(ప్రజాజ్యోతి): రాష్ట్ర పోలీసు యంత్రాంగంలో సోమవారం భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. డీజీపీ జితేందర్ కీలక ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 77 మంది డీఎస్పీ, ఏసీపీ స్థాయి అధికారులను బదిలీ చేశారు. ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా కొందరికి నూతన పోస్టింగులు కేటాయించగా, మరికొందరిని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. పోలీసు శాఖలో పరిపాలనా సౌలభ్యం కోసం చేపట్టిన ఈ బదిలీల్లో పలువురు కీలక అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించారు. జగిత్యాల సబ్–డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్డీపీవో)గా ఎన్. వెంకటస్వామి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ విభాగం డీఎస్పీగా డి. రఘుచందర్‌కు బాధ్యతలు

మిగతా 2లో..





# జూన్ నుంచి థియేటర్స్ బంద్!!

కీలక నిర్ణయం తీసుకున్న ఎగ్జిబిటర్స్

## అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేమని వెల్లడి

హైదరాబాద్,మే19(ప్రజాజ్యోతి): మూవీ లవర్స్‌కు ఇది నిజంగా షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు మూవీ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతి పదికన సినిమాలు ప్రదర్శించలేక పోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, సురేశ్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్స్ హాజరయ్యారు. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య చాలాకాలంగా పర్సంటేజీలపై చర్చ సాగుతోంది. రెంటల్ విధానంలో మూవీస్ ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్స్ వాదిస్తుంటే.. వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని మిగతా 2లో..



# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు


## దాడికి ముందు పహల్గామ్‌ను సందర్శించినట్లు గుర్తింపు

వీడియోలు తీసి పాక్‌కు పంపినట్లు నిర్ధారణ

నిఘా ఏజెంట్లతోనూ జ్యోతి మల్హోత్రాకి సంబంధాలు

పాక్ హైకమిషన్ వ్యక్తితో కలసి ఉన్న ఫోటోలు గుర్తింపు

న్యూఢిల్లీ,మే19(ప్రజాజ్యోతి): గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్ల తో పంచుకున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు– తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్ము కశ్మీర్‌లో పర్యటించినట్లు– కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు– తేలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు– అధికారులు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు– గుర్తించారు.ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను మిగతా 2లో..



## మే 22న వరంగల్ కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభం

వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

హైదరాబాద్,మే19(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 22న వరంగల్ రైల్వే స్టేషన్ కొత్త భవనాన్ని వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, ఈ ఎజెండాలో భాగంగా రూ. 25.41 కోట్లతో వరంగల్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసినట్లు బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. కొత్త భవనాన్ని పరిశీలించిన సందర్భంగా ప్రదీప్ రావు మీడియాతో మిగతా 2లో..

## ఆశ్రయమివ్వడానికి భారత్ ధర్మసత్రం కాదు

శ్రీలంక శరణార్థి అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ,మే19(ప్రజాజ్యోతి): ప్రపంచంలోని అందరికీ ఉచితంగా ఆశ్రయం ఇవ్వడానికి భారతదేశం ధర్మశాల కాదని సుప్రీంకోర్టు సోమవారం నాడు కీలక వ్యాఖ్యలు చేసింది. శరణార్థిగా తనకు ఇండియాలో ఆశ్రయం ఇవ్వాలని శ్రీలంక జాతీయుడు ఒకరు చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంతో సంబంధాలున్నాయనే

మిగతా 12లో..

## జడ్జీలందరికి సమానంగా పెన్షన్

కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం

న్యూఢిల్లీ,మే19(ప్రజాజ్యోతి): అదనపు న్యాయమూర్తులతో సహా హైకోర్టు న్యాయమూర్తులందరికీ పూర్తి స్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని సోమవారం నాడు ఆదేశించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తులకు సంవత్సరానికి రూ.15 లక్షలు పెన్షన్ చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. కొంతమంది

మిగతా 12లో..

# ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు?

ప్రజల ప్రాణాలపై కూడా దృష్టిపెట్టరా!

## సీఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు


హైదరాబాద్,మే19(ప్రజాజ్యోతి): అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో మిగతా 2లో..



# ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

- స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం
- తిప్పకొట్టిన భారత సైన్యం
- వీడియోలు విడుదల చేసిన ఆర్మీ

న్యూఢిల్లీ,మే19(ప్రజాజ్యోతి): పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్థనా మందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. మిగతా 2లో..



# సంపాదకీయం

## ఎన్నికలకు ముందే గ్రామాలు బలపడాలి !

స్థానిక ఎన్నికలు ఇదిగో అదిగో అంటూ కాలం గడిపేస్తున్నారు. ఇప్పటికైతే ఎప్పుడు ఎన్నికలు జరుపు తారన్న గ్యారెంటీ లేదు. తమకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న ధోరణిలో తెలుగు వల్లభులు లెక్కలు వేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితుల కోసం చూస్తున్నారు. ఈ క్రమంలో వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో మంచి మెప్పు పొందేలా కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే ఎవరు అధికారంలోకి వచ్చినా స్థానిక సంస్థలను బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించడం లేదు. గ్రామస్థాయిలో కూడా పెత్తనం తమ చేతుల్లో ఉండేలా చూస్తున్నారు. వారు విధించే పన్నులను, పనులను వీరే చేస్తున్నారు. దీంతో గ్రామాలు ఆర్థికంగా బలపడడం లేదు. పెత్తనం తమ గుప్పిట్లో పెట్టుకుని సర్పంచ్‌లను దమ్మీలుగా గామర్చారు. గత జగన్ ప్రభుత్వం ఎపిలో సర్పంచ్‌లకు సమాంతరంగా వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టారు. ఇప్పుడు తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామంటున్నారు. రాజీవ్ గాంధీ స్థానిక ప్రభుత్వాల బలోపేతం కోసం తీసుకుని వచ్చిన రాజ్యాంగ సవరణలను తుంగలో తొక్కుతున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాలకురచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయి లో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలను బలోపేతం చేయాలని కేంద్రం ఆలోచన చేసినా అందుకు పాలకులు సిద్దంగా లేరు. వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకోవడం లేదు. గ్రామాలు చేయాల్సిన నిర్ణయాలను సచివాల స్థాయిలో తీసుకుంటున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయ కుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించు కునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్ లను బాధ్యులను చేయక పోవడం వల్ల కార్యక్రమాలు విజయవంతం కావడం లేదు. గ్రామస్థాయిలో పని ఏదైనా సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా అమలు చేయాల్సి ఉంది. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. దీంతో వ్యవస్థ బలోపేతం అవుతుంది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురుగుకాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసేవారు లేనందున దుర్వాసన వెదజల్లు తుండటంతో పల్లె ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రహదారుల్లోనే మురుగు నీరు ప్రవహిస్తుండటం దోమల బెడద తీవ్రం కావడంతో రోగాల బారిన పడుతున్నారు. అనేక అంటురోగాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. సర్పంచ్‌లు ఉన్నా లేకున్నా ఈ పనులను పెద్దగా పట్టించుకోవడంలేదు. ఇలాంటి సమస్యలనే ఇప్పుడు అధ్యయనం చేయాలి. గ్రామాలను బలోపేతం చేయాలి. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను,పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.సర్పంచ్‌లకు పూర్తిస్థాయి అధకారాలను దఖలు పరచాలి. నిధులు సకాలంలో విడుదల చేయాలి. అప్పుడే గ్రామాలు బలపడతాయి. ఎన్నికలకు ముందే ఈ పనులు పూర్తి చేసేలా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి.

# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు

మొదటిపేజీ తరువాయి..

సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు- గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు- అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు- కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది. ఇండోనేషియాలోని బాలికి విహారయాత్రకు వెళ్లి వచ్చినట్లు- దర్యాప్తు అధికారులు తెలిపారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. ఇక దర్యాప్తులో తాను తప్పు చేసినట్లు- జ్యోతి రాతపూర్వకంగా అంగీకరించినట్లు- సమాచారం. జ్యోతితోపాటు- మరో ఐదుగురి గుట్టు-ను కూడా అధికారులు బయటపెట్టారు. వారందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పాకిస్తాన్ కు కీలకమైన భారత ఆర్మీ సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- గుర్తించి అరెస్ట్ చేసిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గూఢచర్యం కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్తాన్ నిఘా ఏజెంట్లతో ఆమె సన్నిహితంగా ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన రెండు రోజుల తర్వాత న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌కు కేక్ తీసుకువస్తున్న వ్యక్తితో మల్హోత్రా కలిసి ఉన్న ఓ ఫోటో బయటకొచ్చింది. పాకిస్తాన్ పర్యటన సందర్భంగా.. జ్యోతి తాను హాజరైన పార్టీలో కేక్ తెచ్చిన వ్యక్తిని కలిసినట్లు- ఉన్న ఫోటో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీంతో జ్యోతిపై అనుమానాలు మరింత



బలపడుతున్నాయి. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతికి సన్నిహిత సంబంధాలున్నట్లు- ఇప్పటికే అధికారులు గుర్తించారు. భారత్- పాకిస్తాన్ మధ్య వివాదం తరువాత, పోలీసులు, వివిధ నిఘా సంస్థలు దేశవ్యాప్తంగా సామాజిక వ్యతిరేక శక్తులపై చర్యలను ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ సహకారంతో గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతోపాటు- ఇప్పటిరకు 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

మొదటిపేజీ తరువాయి..

ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు- పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారని మేజర్ జనరల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్-400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్టర్న్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

# రాష్ట్రంలో పలువురు డీఎస్పీలు బదిలీలు


మొదటిపేజీ తరువాయి..

అప్పగించారు.హైదరాబాద్ నగరంలోని కీలక ప్రాంతాల్లో కూడా మార్పులు జరిగాయి. బాలానగర్ ఏసీపీగా పి. నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా వి. శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా సీహెచ్ శ్రీకాంత్‌లను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అదేవిధంగా, మేడ్చల్ ఏసీపీగా సీహెచ్ శంకర్ రెడ్డి, సంతోష్ నగర్ ఏసీపీగా సుఖ్‌దేవ్ సింగ్, మలక్‌పేట ఏసీపీగా సుబ్బరామిరెడ్డి, హుస్నాబాద్ ఏసీపీగా సదానందం, హైదరాబాద్ గాంధీనగర్ ఏసీపీగా ఏ. యాదగిరి బదిలీ అయ్యారు.కొంతమంది అధికారులను ప్రస్తుత స్థానాల నుంచి బదిలీ చేసి, డీజీపీ కార్యాలయంలో తక్షణమే రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. వీరిలో చిక్కడపల్లి ఏసీపీగా పనిచేస్తున్న ఎల్. రమేశ్ కుమార్, మేడ్చల్ ఏసీపీ బి. శ్రీనివాస్ రెడ్డి, సంతోష్‌నగర్ ఏసీపీ ఎండీ గౌస్, మలక్‌పేట ఏసీపీ జి. శ్యామ్ సుందర్, హుస్నాబాద్ ఏసీపీ వి. సతీశ్‌లు ఉన్నారు. ఈ బదిలీలు పోలీసు శాఖలో సాధారణ పరిపాలన ప్రక్రియలో భాగంగా జరిగినట్లు తెలుస్తోంది.

# జూన్ నుంచి థియేటర్స్ బంద్!!

మొదటిపేజీ తరువాయి..

డిస్ట్రిబ్యూటర్స్ తేల్చిచెప్పారు. దీంతో ఇరువురి మధ్య ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఈ వ్యవహారం నిర్మాతలకు సైతం ఇబ్బంది గా మారుతోంది. ఈ క్రమంలో ఏర్పా టైన ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో పర్సంటేజీలు, గవర్నమెంట్ పాలసీలపై చర్చించారు. నిర్మాతలకు లేఖ రాయాలని నిర్ణయించారు.పర్సంటైల్ విధానాన్ని గతంలో 3 భాగాలుగా డివైడ్ చేస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రూ.30 కోట్ల కంటే ఎక్కువగా నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 75 శాతం డిస్ట్రిబ్యూటర్, 25 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 55 శాతం డిస్ట్రిబ్యూటర్, 45 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండేది. రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకూ నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 60 శాతం డిస్ట్రిబ్యూటర్, 40 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండాలి.రూ.10 కోట్ల లోపు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్‌కు ఉండేది. అలాగే.. పెద్ద, మీడియం సినిమాలకు 73 శాతం డిస్ట్రిబ్యూటర్, 27 శాతం ఎగ్జిబిటర్ తీసుకునేలా నిర్ణయించారు. తాజాగా.. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య సమస్య తేలకపోవడంతో



థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. వచ్చే నెల రిలీజ్ అయ్యే మూవీస్‌కు ఈ నిర్ణయం నిజంగా ఇబ్బందే అనే చెప్పాలి. మరోవైపు.. జూన్‌లో భారీ మూవీస్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ 'హరిహర వీరమల్లు' జూన్ 12న రిలీజ్ కానుంది. అటు.. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన అవెయిటెడ్ మూవీ 'కుబేర' జూన్ 20న రిలీజ్ కానుంది. ఇక మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సైతం జూన్ 27న రిలీజ్ కానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. పాన్ ఇండియా మూవీస్ రిలీజ్ కావాల్సిన టైంలో థియేటర్స్ బంద్ అంటూ ఎగ్జిబిటర్స్ తీసుకున్న నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది.

# ఆపరేషన్ సిందూర్‌పై ముందే సమాచారం

## కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,మే19(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల పాక్ అప్రమత్తం అయ్యిందని కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. ఇది దుష్ప్రచారమని పేర్కొంది. ఇలాంటి వాటితో భారత్ పరువును ప్రతిష్టకు భంగం వాటిల్లగలదని తెలిపింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చామని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపినట్లు పేర్కొంది. కానీ దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు- కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుందని తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం జైశంకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పింది. భాజపా రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టింది. రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటు-వంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ.. మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను ఆ పార్టీ ఉటంకించింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు- పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా.. భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం చెప్పినట్లు- లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నట్లు- భాజపా తెలిపింది. జైశంకర్ విదేశాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆయనపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడింది. పీఐబీ సైతం కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి ఈ ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో పేర్కొంది. రాహుల్ గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని.. పాక్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు- జైశంకర్ పేర్కొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలా చేయడం వల్ల దాయాది దేశం ముందుగానే అప్రమత్తమయ్యిందని ఆరోపించారు.

# ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు?

మొదటిపేజీ తరువాయి..

జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటుంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు. చనిపోయిన కుటుంబాలకు.. రూ. 5 లక్షల రూపాయల్ని ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఘటన జరిగినప్పుడు.. ఫైర్ సిబ్బంది సరైన విధంగా స్పందించలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. మరోవైపుకు ఘటన స్థలానికి వచ్చిన ఫైర్ ఇంజిన్ లలో.. నీళ్లు కూడా లేవని, ఫైర్ ను ఆర్పివేసే అధునాతన టెక్నాలజీ లేదని బాధితులు మండిపడుతున్నారు. ఫైర్ సిబ్బంది సరైన విధంగా రియాక్ట్ అయితే.. అగ్ని ప్రమాదం ఘటన ఇంత ఎక్కువగా ఉండేది కాదన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చార్మినార్ ఘటనపై స్పందిస్తు, రేవంత్ పై మండిపడ్డాడు. సీఎం రేవంత్.. అందాల పోటీల మీద మాత్రమే కాకుండా.. అగ్ని ప్రమాదాల మీద కూడా దృష్టి పెట్టాలని సెటైర్ లు వేశారు. అగ్ని ప్రమాదంలో మరో ప్రాణం పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెప్పుకొచ్చారు. తమ పార్టీ దీనిపై.. రాజకీయంగా మాట్లాడడానికి రాలేదన్నారు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. ఐదు లక్షల పరిహారం ఇచ్చి చేతులు దుల్పుకొవడం కాదు.. ప్రాణాలపై దృష్టి పెట్టాలన్నారు. బాధితులకు ఇచ్చిన పరిహారం ఏమాత్రం న్యాయంగా లేదని.. 25 లక్షలు ఎక్స్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రే హోమ్ మినిస్టర్ గా ఉన్నారు కాబట్టి ఘటన స్థలానికి వచ్చి ఉంటే అధికారులు ఇంకా బాగా పనిచేసేవారన్నారు. సమ్మర్ వచ్చే ముందు అగ్నిమాపక సిబ్బందితో ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. ఫైర్ ఇంజన్లు వచ్చాయి కానీ వాటర్ లేవని, సిబ్బందికి సరైన మాస్కులు లేవన్నారు. అదే విధంగా.. అంబులెన్స్ లో ఆక్సిజన్ సిలిండర్ లేకపోవడం దురదృష్టకరమన్నారు.

# మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షాపై సుప్రీం ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయంలో ఆయన క్షమాపణలను అంగీకరించలేమన్న అత్యున్నత న్యాయస్థానం.. మంత్రి వ్యాఖ్యలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని ఆదేశించింది. మొక్కుబడి క్షమాపణలు



అంగీకరించలేమి హెచ్చరించింది. అయితే, ప్రస్తుతానికి ఆయన అరెస్టుపై స్టే విధించింది. క్షమాపణలు ఎక్కడ చెప్పారు? ఎలా చెప్పారు? సారీ చెబుతున్నప్పుడు అందులో కొంత అర్థం ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు- నటిస్తారు. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారుస్తారు. ఇందులో మీ క్షమాపణ ఎలాంటిది. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న అభ్యంతరం ఏంటని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. మీరో ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రతీ పదాన్ని ఆచితూచి మాట్లాడాలి. మీ వీడియోను మేం చూశాం. చాలా అభ్యంతరకరంగా మాట్లాడారు. మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం మంత్రి వ్యాఖ్యలపై విచారణ కోసం మంగళవారం ఉదయం 10 గంటల్లోపు సిట్‌ను ఏర్పాటు- చేయాలని మధ్యప్రదేశ్ డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్రానికి చెందని ముగ్గురు ఐపీఎస్‌లు అందులో ఉండాలని, వారిలో ఒకరు ఎస్పీ ర్యాంక్ కలిగిన మహిళా అధికారి ఉండాలని సూచించింది. అయితే, ప్రస్తుతానికి అరెస్టు నుంచి మినహాయింపు కల్పించిన కోర్టు.. విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆమెను విజయ్ షా 'ఉగ్రవాదుల సోదరి'గా పేర్కొనడంపై దుమారం రేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు.. ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ మంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయన క్షమాపణలు చెప్పాలని గత విచారణలో న్యాయస్థానం ఆదేశించింది.

# కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

# మే 22న వరంగల్ కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా స్టేషన్లను ఆధునీకరించాలనే ఉద్దేశంతో మోడీ సర్కార్ నిధులను కేటాయిస్తుందని, ఇందులో వరంగల్ ప్రాజెక్ట్ ఒక భాగమని, ప్రయాణికులకు ప్రపంచ స్థాయి



సౌకర్యాలను అందిస్తుందని అన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్‌లోని సౌకర్యాలలో విశాలమైన ఫుట్ ఓవర్‌బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ర్యాంప్‌లు, ల్యాండ్‌స్కేపింగ్, ఆధునిక ఫుడ్ కోర్టులు, వాణిజ్య సముదాయాలు ఉన్నాయన్నారు. కాగా, వరంగల్ స్టేషన్‌లో నాలుగు ప్లాట్‌ఫారమ్‌లు ఉన్నాయి. రోజుకు 137 రైళ్లు రాకపోకలు కొనసాగుతాయి. ఇది ప్రతిరోజూ సగటున 31,887 మంది ప్రయాణికులకు సేవలందిస్తోంది. ఆధునిక మౌలిక సదుపాయాలు, ఎసి వెయిటింగ్ హాళ్లు, అల్ట్రామోడర్న్ లాంజ్‌లతో సహా రెస్ట్‌రూమ్‌లు, స్టోరేజ్ రూములు, తాగునీటి పాయింట్లు, 24/7 నిఘాతో కూడిన ఎటిఎంలతో అవసరాలను తీర్చడంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఆయన తెలిపారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ బజార్ హత్నూర్ రైతు వేదికలో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 19 మే :** ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చి ప్రతి రైతుకు 14 నెంబర్ల విశిష్ట సంఖ్య యూనిక్ కోడ్ ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్ నిర్మించబడుతుంది రెవిన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది.

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవిన్యూ శాఖ వద్ద ఉన్న భూ యజమాన్య వివరములను ప్రమాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కావున బజార్ హత్నూర్ మండలంలోని. (బజార్ హత్నూర్. కొలారి. బలంపూర్. బంద్రేవ్ ఈ నాలుగు గ్రామాల రైతులు. ఆధార్ కార్డు. పట్టా పాస్ పుస్తకము. ఆధార్ కార్డుకు లింకుతో కూడివున్న ఫోన్ నెంబర్. మరియు సెల్ ఫోన్ తప్పనిసరిగా. ఎందుకనగామూడుసార్లు ఓటిపి చెప్పవలసి వస్తుంది. కావున సెల్ ఫోన్ తీసుకొని రైతు వేదికకు రాగలరని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పీయం కిసాన్ లబ్దిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్టర్లో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పతాకాలు అయినా రైతు భరోసా. రుణమాఫీ. తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మల్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు. రైతు విశిష్ట సంఖ్యను ఫార్మర్ ఐడి పొందుటకు మీ ఆధార్ మరియు భూ యజమాన్య పాస్ పుస్తకం ఆధార్ కు లింకు చేసిన మొబైల్ నెంబర్ తీసుకొని సమీపంలోని రైతు వేదికకు వెళ్లి వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి. రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఏఈఓ సంతోష్.ప్రకటనలో తెలిపారు

# తడిసిన జొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**- మండల బిజెపి అధ్యక్షులు భిక్కు రాథోడ్**



**నార్నూర్ మే 19(ప్రజా జ్యోతి) :** ఉమ్మడి నార్నూర్ గాదిగూడా మండలంలో ఇటీవల కురిసిన బారి అకాల వర్షాలకు జొన్న తడిసి తేమ శాతం పెరగడంతో కేంద్రాల నిర్వాహకులు కోనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి కేంద్ర ప్రభుత్వం తడిసిన జొన్న ను కొనుగోలు చేయాలనీ చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దొడ్డు రకం జొన్నకు బోనస్ ప్రకటించాలని మార్కెట్ యార్డులో రైతులకు కనీస సౌకర్యాలు తాగునీటి సౌకర్యాలు కల్పించాలన్నారు చాలామంది రైతులకు రైతు భరోసా రాలేదని నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులూ చాళుర్కర్ ప్రకాష్ జాదవ్ రాహుల్ ఆడే శ్రీకాంత్ జంగు తెలంగరావు కృష్ణ పోతలే రాహుల్ పాల్గొన్నారు

# గంజాయి అక్రమ దారుల ఆటకట్టు

**- మరో నలుగురిని అరెస్టు చేసిన నిర్మల్ పోలీసులు**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 19(ప్రజా జ్యోతి) :** తరచూ గంజాయి అక్రమ దారులను మాట వేసి పట్టుకొని గుండెల్లో నిర్మల్ పోలీసులు దడ పుట్టిస్తున్నారు. ఇటీవల కాలంలో గంజాయిని నీ మహారాష్ట్ర నుండి నిర్మల్ పట్టణానికి తీసుకు వచ్చి అమ్మి సొమ్ముచేసుకోవటం జరుగుతుందని సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల జిల్లాలలో ఉన్న ఆధునిక టెక్నాలజీ జాగిలాల తో తనికీలు చేయటం కాకుండా పోలీస్ అక్కలు, నారి శక్తి సిబ్బంది క్రైం పోలీస్ సిబ్బంది తో నిర్మల్.పట్టణం లో విస్తృత తనిఖీలు నిర్వహించటం జరుగుతుంది. ఇందులో భాగంగా కషప్ సాయి ప్రసాద్, పుట్ట శివ కుమార్, షేక్ ముక్తార్ మౌలాన్, ఉప్పు రాజ్ కుమార్ అనే నలుగురు నేరస్తులు ఒక ముఠా గా ఏర్పడి మహారాష్ట్ర లోని కిన్వట్ నుండి గుర్తు తెలియని వ్యక్తుల నుండి గంజాయి ని తక్కువ రేటుకు కొని ఎక్కువ రేటుకు నిర్మల్ లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని పసిగట్టి ఆదివారం సాయంత్రం నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాజేష్ మీన ఆధ్వర్యం లో పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సూచనలతో నిర్మల్ పట్టణ ఎస్ ఐ నరేష్, కానిస్టేబుల్ వినయ్ అవినాష్ లు నలుగురు నెరస్థులను బైల్ బజార్ వద్ద గంజాయి అమ్ముతుండగా చక చక్యంగా పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల రాజేష్ మీన పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సూచనలతో నిర్మల్ పట్టణ ఎస్ ఐ నరేష్, కానిస్టేబుల్ వినయ్ అవినాష్ లను అభినందించారు నలుగురు నిందితులైన కషప్ సాయి ప్రసాద్ ఆటో డ్రైవర్ నిర్మల్ పుట్ట శివకుమార్ కూలి నిర్మల్ జిల్లా గంజాల్ షేక్ ముత్తర్ మౌలాన్ బేకరీ వ్యాపారి గంజాల్ ఉప్పు రాజ్ కుమార్ కూలి నిజాంబాద్ జిల్లా కొడిచర్ల లను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి వారి నుండి 1200 గ్రాముల గంజాయి ఒక స్కూటీ ఒక ఆటో మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్పీ రాజేష్ మీనా తెలిపారు.

# యశ్వంత్ నాయుడు,అతని గ్యాంగ్ కఠినంగా శిక్షించాలి

**- వారిపై అట్రాసిటీ కేసు పెట్టి జైలుకునంపాలి - దళిత సంఘాల డిమాండ్**



**వాంకిడి, మే 19(ప్రజాజ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని ఒక కళాశాలలో బీటెక్ చవుతున్నా జేమ్స్ అనే దళిత విద్యార్థి పై ఇదే కళాశాలలో చదువుతున్న అగ్రవనానికి చెందిన యశ్వంత్ నాయుడు మరియు అతని గ్యాంగ్ ఆకారంగా విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయ పరిచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు.బుధవారం వాంకిడి మండలంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రోజు రోజు దళితులపై అగ్రవర్ణాల దాడులు పెరుగుతున్నాయని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్ అన్నారు.విద్యార్థి దశ లో చాలా మంది నిరుపెద దళిత విద్యార్థులు దాడులకు బలవతీలున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత విద్య అభ్యసించే దళిత విద్యార్థులు శారీరకంగా,మానసికంగా సరిగ్గా చదువుకోమలేకుండ పోతున్నారని పెర్గోన్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలసిన పోలీసులు కనీసం స్పందించడం కూడా లేదంటే వారు ఎవరికి న్యాయం చేయ గలరో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఇక పై ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఐ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, ఎస్ ఎస్ డి జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, కార్యదర్శి ప్రతాప్,నాయకులు విలాస్,రమేష్ చింటూ, పొంచాలు, శివాజీ,దిలాజీ, మారుతి. చంద్రామని,తదితరులు పాల్గొన్నారు.

# యువ నాయకుడికి దళితరత్న అవార్డు



**నార్నూర్ మే 19(ప్రజా జ్యోతి) :** వయస్సులో చిన్న వాడైనా పెద్ద ఆలో చనలు కలిగి ఉండి,ప్రజా సమస్యలపై తక్షణం స్పందించే నాయకుడు, నిస్వార్థ సేవకుడు, నిరంతరం ప్రజ లతో మెలిగుతూ, నమ్మిన వారి కోసం ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొనే ధీశాలి, చురుకుదనానికి కేరాఫ్ అడ్రస్, నేటి యువత అదర్శ నవ యువ నాయ కుడు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అన్నా భావు సాఠె కమిటీ అధ్యక్షుడు కోర్రల మహేందర్ కాంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, జయంతి ఉత్సవాల చైర్మన్ ఇటుక రాజు, మాజీ చైర్మన్ కనక రాజు చేతుల మీదుగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో దళితరత్న అవార్డును అందుకున్నారు. తన పరిధిలో గల వారికోసం, పేద ప్రజల కోసం తన గత ఇరవై సంవత్సరాల నుండి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డుతో సత్కరించింది దళితరత్న అవార్డు అందుకున్న సందర్భంగా జకోర్రల మహేందర్ దళిత నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే కాలంలో మరింత ఉత్సాహంతో, బాధ్యతగా జాతి కోసం సేవలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో జన్ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కోరేపల్లి శ్రీనివాస్ మాదిగ మరియు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం-కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 19, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణిలో వచ్చిన ప్రజల దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా ఆమె స్వీకరించారు. రైతు రుణమాఫీ, వైద్యం, విద్య, వ్యవసాయం, భూ వివాదాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల మంజూరు, పింఛను, తదితర సమస్యల పరిష్కారానికి ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖలవారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పరిష్కార వివరాలను దరఖాస్తుదారులకు అందించడంతో పాటు, సంబంధిత ఫైళ్లలో స్పష్టమైన రిమార్కులు చేర్చాలని ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రారంభించిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని కలెక్టర్ తెలిపారు. ఫోన్ ద్వారా వచ్చిన అర్జీలను నమోదు చేసి, వాట్సాప్ ద్వారా రసీదు పంపే విధానాన్ని అమలు చేశారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ నెలాఖరులోగా అరుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, మండల ప్రత్యేకాధికారులు మండల స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతుల పరిశీలన, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల చేరిక పెంచే చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం

**- దుర్గం దినకర్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాం కిడి, మే 19 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అమరజీవి కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సిపిఎం ఏర్పాటులో కీలక నేత , సిపిఎం మొట్టమొదటి అఖిల భారత కార్యదర్శి, భారత పార్లమెంట్లో మొట్టమొదటి ప్రతిపక్ష నేత అని కొనియాడారు. ఆయన శ్రమ దోపిడి పై ,కుల వివక్షతపై చిన్ననాటి నుండే, తన ఇంటి నుండే పోరాటం కొనసాగించారని, పుట్టుకతోనే పోరాటం అలవర్చుకున్న ఆయన చచ్చిపోయే వరకు దోపిడిదారుల గుండెల్లో సినిమా స్వప్నం అయ్యాడని అన్నారు. కామ్రేడ్ సుందరయ్య మంచి పోరాట యోధుడే కాదు. మంచి నిర్మాణదీక్షకుడని కూడా అన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని, ఈరోజు దేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాయిలో నిర్మాణం జరిగిందంటే సుందర ఎలాంటి వాళ్ళు ఎంతోమంది త్యాగం చేశారని అన్నారు. మార్క్సిజాన్ని- లేనినిజాన్ని అధ్యయనం చేసి భారతదేశానికి అన్వయించి దేశంలో వ్యవసాయక విప్లవం రావాలని దానికోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆయన పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లేవాడని అన్నారు. ప్రజా సమస్యల పట్ల పార్లమెంట్ లో, పార్లమెంట్ బయట క్షుణ్ణంగా మాట్లాడే వారిని అన్నారు. దేశానికి మతతత్వ రాజకీయాలు చేటు అని ఆరోజే చెప్పారు. కానీ నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతి అంశాన్ని, చివరకు ఉగ్రవాదు దాడులను కూడా మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నాయని వాటిపైన పోరాటం చేయడమే సుందరయ్యకు నిజమైన ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె.రాజేందర్, గోడిసెల కార్తీక్, గెడెం టికానంద్, నాయకులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న బిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్



**ఖానాపూర్ మే 19(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ట పన కార్యక్రమానికి ఖానాపూర్ అసెంబ్లీ టిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ పాల్గొని ఎల్లమ్మ తల్లి దీవెనలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**- ఏడిఏ వెంకట్**



**జైనూర్, మే 19 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని దుబ్బ గూడ గ్రామంలో ఏడిఏ వెంకట్ సందర్శించి ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలని జైనూర్ ఏడిఏ వెంకట్ అన్నారు. సోమవారం మండలంలోని దుబ్బ గూడలో రైతులతో సమావేశం నిర్వహించి ఫార్మర్ రిజిస్టరీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రైతులు ఈ నమోదు చేసుకోవడం వల్ల పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ, సాగు సలహాలు వంటి పథకాలకు అరత పొందటానికి వీలుంటుందని, అలాగే రైతుగా గుర్తింపు పొందటానికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రైతులు అందరూ ఆధార్, పట్టా పాస్‌బుక్ ఓటిపి కోసం ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ ఫోన్ ను వెంట తీసుకొని వెళ్లాలని ఆయన కోరారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ లో ఈ నమోదు చేయడం వల్ల లాభాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఈఓలు మేస్రం రాము, టి వినోద రైతులు పాల్గొన్నారు.

# తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలపై కఠిన చర్యలు

**- కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే19, (ప్రజాజ్యోతి) :** తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి ప్రభుత్వ పథకాల ద్వారా అక్రమంగా లబ్ధి పొందే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. సోమవారం రాత్రి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కొన్ని చోట్ల పథకాల లబ్ధి కోసం కొందరు వాస్తవాలకు విరుద్ధంగా మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ దుశ్చర్యలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసు శాఖలతో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇలాంటి తప్పుడు ధ్రువీకరణ పత్రాల నిర్ధారణ కోసం గ్రామ, వార్డు స్థాయిలలో సమగ్ర తనిఖీలు చేపట్టనున్నట్టు కలెక్టర్ తెలిపారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన అధికారులు, వాటిని వినియోగించి లబ్ధి పొందినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న అధికార పార్టీ అక్రమ కేసులకు భయపడేది లేదు

**- బీఆర్ఎస్ ఖానాపూర్ అసెంబ్లీ - ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్**




**ఖానాపూర్ మే 19 (ప్రజా జ్యోతి) :** గత అసెంబ్లీ ఎన్నికల్లో గొడవలు సృష్టించి సోమవారం తమపై కేసు నమోదు చేయడం అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలేనని దీనికి భయపడేది లేదని ఖానాపూర్ బి ఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అన్నారు. అకారణంగా అధికార పార్టీ నాయకులు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించారని అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 2023 నవంబర్ లో ఉట్నూర్ నుంచి ఖానాపూర్ కు వస్తున్న తనని ఉట్నూర్ మండలం కొత్తగూడ చెక్ పోస్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగించే ప్రయత్నం చేసి హంగామా చేసి ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా కలియ తిరుగుతూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక ఇప్పుడు కేసు నమోదు చేయించి సోమవారం ఉట్నూర్ పోలీసులు నోటీసులు అందజేశారు..ఆరోజు వారే అడ్డగించి నానా హంగామా చేయగావాళ్లే నమోదు చేయడం కక్ష్య సాధింపు చర్య అని ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి కేసులు ఎన్ని పెట్టుకున్న నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని ఇప్పుడు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లో ఉంటానని రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని జాన్సన్ నాయక్ అన్నారు.

# సత్తనపల్లి పిఎసిఎస్ ఉద్యోగి అవినీతి అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**ఖానాపూర్ మే 19(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పిఎసిఎస్ సొసైటీ ఉద్యోగి తూప్రాన్ శ్రీనివాస్ పై ఆ సొసైటీ పాలక సభ్యులు సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రజా ఫిర్యాదుల్లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు సమగ్రంగా ఫిర్యాదు పత్రంలో కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలు జరగాయంటూ ఆరోపించారు గత అనేక సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడంలేదని కలెక్టర్ ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు గతంలో విధుల నుంచి తొలగించిన వ్యక్తిని తిరిగి సత్తెనపల్లి సొసైటీలో నియమించారని వివరించారు పూర్తిస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి సొసైటీ ఉద్యోగి శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని సొసైటీ పాలక సభ్యులు బత్తుల నారాయణ పాదం శంకర్ దొమ్మటి గణేష్ బలాష్టు రాజన్నలు కోరారు.

# తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జ్యోష్ణ





**బెల్లంపల్లి, మే 19(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి నియోజక వర్గం లో తాండూర్ నూతన తహసీల్దార్ యూ.జ్యోస్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది పూల మొక్క అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ భూతగాదాల సమస్యల పరిష్కారానికి మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# గోదావరిలో మునిగి గుర్తుతెలియని మహిళ మృతి



**బెల్లంపల్లి, మే 19(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణ శివారులోని గోదావరి నదిలో గుర్తు తెలియని మహిళ నీటిలో మునిగి మరణించినట్లు ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు చెప్పారు. మృతురాలి వయస్సు సుమారుగా 35 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతురాలి వద్ద ఎలాంటి అడ్రస్ ఆనవాళ్లు లభించలేదన్నారు. మృతి చెందిన మహిళ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే మంచిర్యాల పోలీసులకు తెలుపాలని సూచించారు.

## జాతీయ రక్షణ నిధికి రూ.లక్ష విరాళమిచ్చిన రైతు బిడ్డ



గద్వాల మే19(ప్రజాజ్యోతి ప్రతినిధి):జాతీయ రక్షణ నిధికి విరాళంగా లక్ష రూపాయలు అందజేసిన గోరంట్ల లక్ష్మీకాంతా రెడ్డిని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు. సోమవారం కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మీకాంతా రెడ్డి రైతు, విశ్రాంత ఉపాధ్యాయులుగా, సమాజ సేవకు అంకితమై, అపారమైన దేశ భక్తిని ప్రదర్శించారు.రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంకు ఖాతాలో జమైన రూ.1,00,000ను జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసి, దేశ రక్షణ కోసం నిరంతరం సాహసంగా సేవలందిస్తున్న భారత సాయుధ దళాల పట్ల తన గాఢమైన గౌరవాన్ని,సేవా భావాన్ని గోరంట్ల లక్ష్మీకాంతా రెడ్డి ప్రదర్శించారు.సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని ఇతరులకు చేరువ చేయడం గొప్ప ఉదాహరణ.లక్ష్మీకాంతారెడ్డి గారి సేవా స్పూర్తి అందరికీ ప్రేరణగా నిలవాలని అన్నారు.

### ప్రజావాణికి వచ్చే పిర్యాదులను

## వెంటనే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు



గద్వాల మే19(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజల రక్షణ,శాంతి భద్రతలకు సంబందించిన ఫిర్యాదుల పై ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారుల నుండి 13 అర్జీలను జిల్లా ఎస్పీ,ఆలంపూర్ ,గద్వాల్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆయా ఫిర్యాదులకు సంబంధించి తీసుకున్నా చర్యలను సర్కిల్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లతో ఫోన్ లో మాట్లాడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి,అమాయక ప్రజలను చీటింగ్ చేసే వారిపై,దౌర్జన్యాలకు పాల్పడే వారి పై,భూ కబ్జాలు చేసే వారి పై చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని, మహిళల భద్రతకు సంబంధించి మహిళలను వేదింపులు, దుర్భాషలడటం, బెదిరింపుల పై సత్వరం స్పందించడం తో పాటు భాద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు, భార్యాభర్తల మధ్య కుటుంభ సమస్యలను సునితమైనవి గా భావించి ప్రతి శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డి.ఎస్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించే కౌన్సిలింగ్ కు పంపి అవగాహన కల్పించే టట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సివిల్ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు పోలీస్ స్టేషన్ లలో స్వీకరించబడవు అనే విషయాన్ని పిర్యాదు దారులు గ్రహించాలని, వాటిని కోర్టు లలో పరిష్కరి%శీ%చుకోవాలని అన్నారు.సోమవారం వచ్చిన పిర్యాదులు భూ వివాదాలకు సంబంధించి-06 ఫిర్యాదులు,భర్త వేధింపులకు సంబందించి -01 పిర్యాదు,గొడవలకు సంబంధించిహ02 పిర్యాదులు. ప్లాట్స్ కబ్జా,భూమీ కబ్జా,ప్లాట్ పై ఇతరులు లోన్ తీసుకోవటం గురించి -03 పిర్యాదులు,ఇతర అంశాలకు సంబంధించి-01పిర్యాదు రావడం జరిగింది.

### పదోన్నతి ద్వారా పోలీసులకు గుర్తింపుతో పాటు,

## విధులపట్ల ఉత్సాహం: జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

– హెడ్ కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐగా పదోన్నతి పొందిన అధికారికి అభినందన





గద్వాల మే19(ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ,హెడ్ కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐగా పదోన్నతి పొందిన డి.దేవయ్యను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు వారి కార్యాలయంలో అభినందించి,వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు తో పాటు,విధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు.ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.

## పిడుగుపాటుకు రెండు కాడెద్దులు మృతి



గద్వాల మే19(ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలో ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి రైతు సౌటిబావి నరసింహులుకు చెందిన రెండు కాడెద్దులు మృతి చెందాయి.వీటి విలువ అందజా లక్షా ఇరవై వేలు ఉండొచ్చని రైతు తెలిపాడు. రైతు కుటుంబానికి జీవనదారమైన రెండు కాడెద్దులు మృతి చెందడంతో లబోదిబో మని బోరున విలపించాడు.అట్టి రైతును విపత్తుల నష్టపరిహారం క్రింద ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కుటుంబీకులు,గ్రామస్తులు కోరారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 19 (ప్రజా జ్యోతి): జిల్లాలో మే 22వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐడిఓసి లోని ప్రజావాణి హాల్లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మే 22 నుంచి 29వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 3631 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరానికి సంబంధించి 2092 మంది విద్యార్థులు, మొత్తంగా 5723 (జనరల్, ఒకేషనల్) విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందుకోసం 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టిసి బస్సులు నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్ల తో ఏ ఎన్.యం. ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసేవిధంగా తహాశీల్దార్లు చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచెవిధంగా చూడాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని సూచించారు. చీఫ్ సూపరిండెంట్లు పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకు వెళ్ళవద్దని సూచించారు. చీఫ్ సూపర్డెంట్లతో పరీక్షలకు సంబంధించి సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య మాట్లాడుతూ మే 22 నుండి 29 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలో ఉదయం 9 నుండి 12.00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అతను కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డివో సుబ్రహ్మణ్యం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం గిరిజనులకు వరం లాంటిది

– రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రారంభించడం ఆనందకరం – ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి

– మాచారంలో ఇందిరా సౌరగిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు













నాగర్ కర్నూల్ మే 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఇందిరా సౌర గిరి జలవికాస పథకంతో గిరిజన పథకంతో గిరిజన కుటుంబాల్లో మార్పు చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిరా సౌరగిరి జల వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యేలు నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ ప్రాంతంలో ఉన్న మాచారంలో సోమవారం ప్రారంభించారు. గిరిజనుల కోసం రూ.12,600 కోట్లకు సంబంధించిన నల్లమల డిక్లరేషన్ను ఆవిష్కరించారు. అంతకు ముందు ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం పైలాన్ను ప్రారంభించారు. అనంతరం మాచారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ, ఒకప్పుడు నల్లమల్ల ప్రాంతం అంటే ఎంతో వెనుకబడిన ప్రాంతమని ఎవరో నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలనే వారు కానీ ప్రస్తుతం ప్రజల ఆశీస్సులతో ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రిగా వచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన మహేంద్రనాథ్, ఉత్తమ పార్లమెంటేరియన్గా రాణించిన జైపాల్రెడ్డి, రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావులు పుట్టిన ప్రాంతమని.ఈ విషయంలో తనను నల్లమల్ల బిడ్డగా అడిగితే ఎంతో గర్వంగా ఉందన్నారు. పాలమూరు జిల్లా బిడ్డలను అప్పట్లో అన్ని ప్రాంతాల్లో కూలీ పనులు చేసేందుకు పిలిచేవారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అలాగే ఈ నల్లమల్ల అటవీ ప్రాంతంలో నల్లమల్ల డిక్లరేషన్ సహచర మంత్రి వర్గంతో కలిసి చేయడం సంతోషమని ఆయన పేర్కొన్నారు. అప్పట్లో తాను అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను గెలిపించాలని ఎన్నికల సమయంలో తాను కోరగా యాభైవేల పైచిలుకు మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించారని.. ప్రస్తుతం 65 మంది శాసనసభ్యులు ఉండటం వల్ల తాను నల్లమల్ల బిడ్డ అని చెప్పుకోవడానికి గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎంత బాధ్యత ఉందో తనకు ముఖ్యమంత్రిగా అంతే బాధ్యత తనకు ఉందని. దీనికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని.నిధులు విడుదల చేయాలని. ఈ ప్రాంతంలో ఉద్యోగ, విద్యను అందించాలని మంత్రులకు తెలియజేశానన్నారు. ఈ ప్రాంతంలో రైతన్నలు దున్నుకుంటే పోడుభూములు మంచి భూములుగా మారాయని. ప్రస్తుతం గిరిజనులు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం చేపట్టడం జరిగిందన్నారు. ఈ రోజు తమ చెంచు ఆడపడుచులతో మాట్లాడితే అలివేలు అనే మహిళ తోటల పెంపకం గురించి అవగాహన కల్పించుకున్నారని ఈ విషయంలో ఆనందకరంగా ఉందన్నారు. అలాగే ఇళ్ళకు, వ్యవసాయ అవసరాలకు సోలార్ విద్యుత్తుపై అవగాహన కల్పించడంతో పాటు సోలార్తో విద్యుత్తు అవసరాలు తీర్చుకునేలా ఇళ్ళకు సైతం ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంతోష్కు ఆదేశాలిచ్చినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న రైతులందరికీ సోలార్ పంపుసెట్లను రాబోయే వంద రోజుల్లో ఉచితంగా అందచేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో అచ్చంపేట ప్రపంచానికి, దేశానికి ఆదర్శమని తెలిపారు. 2023 డిసెంబరు 7వ తేదీన అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో రైతులకు అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి వివరించారు. అప్పట్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని చెప్పారని కానీ తమ ప్రభుత్వంలో సన్నరకం వడ్లను పండించినట్లయితే రూ.500 బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వరి పండిస్తే ఉరి వేసుకోవడం మాట పక్కనపెట్టి లాభం చేకూరుతుందని. సన్న వడ్లు పండించమని తాను చెప్పిన రోజు కొందరు నాయకులు అవహేళన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అలాగే ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా అందరికీ సన్నబియ్యం అందిస్తున్నామని... ఈ విషయంలో మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల ఇళ్ళల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నబియ్యంతో భోజనాలు చేసిన మాట వాస్తవమన్నారు. ప్రస్తుతం రేషన్ బియ్యం ఆత్మగౌరవాన్ని పెంచుకునే విధంగా మారిందన్నారు. రైతులు పండించిన సన్నవడ్లను తిరిగి ప్రజలకు సన్న బియ్యంగా అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని..గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే ఆడబిడ్డలు, పొదుపు సంఘాల సభ్యులకు ఆర్టీసీ బస్సులను సైతం ఇచ్చి వాటికి ఆడబిడ్డలను యజమానులను చేసిన ఘనత తమకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఒకప్పుడు సోలార్ అంటే అదాని, అంబానీలకే అనుకునే వారని, ప్రస్తుతం ఆడబిడ్డలకు గిరిజన పుత్రులకు సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు ఆడబిడ్డలకు పెట్రోల్ బంకులు సైతం కేటాయించి వారే స్వయంగా నడిపే విధంగా చేశామన్నారు. ఆడబిడ్డలకు హైదరాబాద్ శిల్పారామం పక్కన స్థలం కేటాయించి వారి ఉత్పత్తులను అమ్ముకోవడానికి అదాని, అంబానీలతో పోటీ పడే విధంగా చేశామన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని.. ఒక ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడి ఎదిగితే ఆ కుటుంబం, ఆ ప్రాంతం ఎదుగుతుందని తెలిపారు. ఈ విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రైతులను, నిరుద్యోగులు, విద్యార్థులను ఆదుకున్న ఘనత తమకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాము వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వ ఉద్యోగాలు60 వేలు ఇవ్వగా ప్రైవేట్ ఉద్యోగాల్లో కూడా చోటు కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా 12 యూనివర్సిటీల్లో వైస్ఛాన్సలర్లను నియమించినట్లు అప్పుడే సరైన విద్య అందుతుందని అందుకు తార్కాణంగా వారిని నియమించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేషన్ స్కూళ్ళను కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే హైదరాబాద్కు ప్రపంచ దిగ్గజ కంపెనీలను తీసుకురావడం జరిగిందని.ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెంబర్ వన్ రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే శాంతిభద్రతల విషయంలో సైతం తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని... పన్నుల వసూళ్ళలో సైతం నెంబర్ వన్ రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాలమూరు జిల్లా వారికి పాలన చేతకాదని అవహేళన చేసే వారికి తాము తట్ట, పార పనితో పాటు పరిపాలన కూడా చేస్తామని ఏడాదిన్నరలో నిరూపించామన్నారు. ఈ విషయంలో మరింత ముందుకెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే అచ్చంపేటను ఆదర్శంగా తీర్చదిద్దినట్లే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో చేయడం జరుగుతుందని అందుకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమన్నారు. అప్పట్లో భూమి కోసం.భుక్తి కోసం పోరాటాలు స్వేచ్ఛ, భూమి కోసం జరిగిన పోరాటాలని.వాటిని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి తెలిపారు. పేదలకు 25 లక్షల ఎకరాల భూములను అందించి పేదలకు ఆత్మగౌరవాన్ని అందించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఇందిరమ్మ రాక ముందు వెట్టిచాకిరీ చేసేవారని అసైన్మెంట్ పట్టాల కింద భూములు అందించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇందిరాగాంధీ వల్లే సాధ్యమైందన్నారు. పెహల్గామ్ విషయంలో మాట్లాడుతూ.ప్రధానమంత్రి ఎలా ఉండాలంటే ఇందిరాగాంధీ 54 సంవత్సరాల క్రితంలా ఉండాలని ప్రతి ఒక్కరికీ తెలిసివచ్చిందన్నారు. ప్రతి పేదవారి గుండెల్లో తండాల్లో, గూడేల్లో ఇందిరాగాంధీ ఉన్నారని తెలిపారు. అందువల్లే ఈ పథకానికి ఇందిరా సోలార్ వికాసం పథకంగా పేరు పెట్టినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని ఈ విషయంలో కొందరు కుట్రలు చేస్తున్నారని వారిని ఎలా తిప్పి కొట్టాలో తమకు తెలుసన్నారు. అలాగే స్కూళ్ళు, రెసిడెన్షియల్ హాస్టళ్ళలో ఆడబిడ్డలకు 200 కాస్మొటిక్ ఛార్జీలు పెంచడంతో పాటు 50 లక్షల కుటుంబాలు గృహజ్యోతి ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రజలకు నిజం ఏమిటో తెలుసునని... నిజాన్ని నిర్భయంగా చెప్పాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు ఈ విషయంలో ముందుండాలన్నారు. అలాగే బ్యాంక్ లింకేజీ ద్వారా ఆడబిడ్డలకు లబ్ధి చేకూర్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంను దేశంలోనే ఆదర్శంగా నిలుపుతానని... అందుకు 24 గంటల పాటు శ్రమిస్తానని దీనికై ప్రతి ఒక్కరి ఆశీస్సులు అవసరమన్నారు. అనంతరం అచ్చంపేట నియోజకవర్గానికి రూ.119 కోట్లతో స్వయం సహాయక బృందాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. గిరిజనులకు మంచి చేసే తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిర సౌర గిరి జలా వికాసం పథకం తో గిరిజనుల జీవితాల్లో మార్పు చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఇందిరా సౌర గిరి వికాస పథకానికి 12,600 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి, అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండల్ మాచారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా సీఎం మంత్రులతో ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ నల్లమల్ల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ఆదర్శమంతా ప్రాంతంగా అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, క్యాబినెట్ మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,మంత్రులు ఎమ్మెల్సీలు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహంకాళి విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే







**స్టేషన్ ఘనపూర్, మే 19 ( ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో నూతనంగా నిర్మించిన మహంకాళి అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన మరియు పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎంపీకి, ఎమ్మెల్యేకి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. మహంకాళి అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛర ణలతో అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపైన ఉండాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఇంత గొప్పగా ఆలయాన్ని నిర్మించడానికి సహకరించిన సోమిరెడ్డికి, ఆలయ నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సముద్రాల గ్రామ పరిధిలోని నారాయణపల్లెలో 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణం చేసుకోబోతున్నామని, దింతో సముద్రాల గ్రామానికి ఎలాంటి విద్యుత్ సమస్యలు, విద్యుత్ అంతరాయం ఉండబోదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చలో కరీంనగర్ హిందూ ఏక్తా యాత్రకు వేలాదిగా తరలిరండి

**మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్**



**భీమదేవరపల్లి మే 19 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ భీమాదేవరపల్లి మండలంలో హిందూ ఎక్తా యాత్ర ఈ నెల మే 22 గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు జరిగే హిందూ ఏక్తా యాత్రకు భీమదేవరపల్లి మండలం నుంచి వేలాదిమందిగా తరలి వచ్చి యాత్రను విజయవంతం చేయాలని, అదేవిధంగా హిందువులందరూ ఏకం కావా లని ఇదే అసలైన సమయమని మండల ఎక్తాయాత్ర ఇన్చార్జి వీరమల్ల రవీందర్ రెడ్డి కోరినారు.

ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ పహాల్గంలో దాడి చేసి హిందువులా కాదా అని తెల్సుకొని కాల్చి చంపినారు, దాని తర్వాత జరిగిన పరిణామాలు అందరికి తెలిసినదే ఇప్పుడు జరిగే ఈ హిందూ ఏక్తా యాత్రలో హిందువులందరు కుల మతాలకు అతీతంగా. పార్టీలకు అతీతంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని హిందువులను ఒక్కటే అని ప్రపంచానికి తెలియజేయాలని ఇంకొకసారి హిందువుల జోలికి వెళ్లే ఆలోచన ఇతరులకు రావద్దని తెలియజేయడానికి హిందూ ఎక్తాయాత్రలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు గండు సారయ్య, దుర్గా సింగ్, గుండెల్లి సదానందం, మండల నాయకులు దొంగల వేణు, బొజ్జపురి పృథ్వీరాజ్, అంకాల సదానందం, బైరి సదానందం, ఓడేటి బిక్షపతి, కాలేరు వికాస్, ములుగు సంపత్, పాపారావు, మహిళా నాయకురాలు అంబీరు కవిత, లక్కిరెడ్డి మల్లారెడ్డి, సిద్ధమల్ల రమేష్, సంతోష్, రామారావు భద్రయ్య, అలుగు భాస్కర్, దొంగల రాణా ప్రతాప్, ముద్దసాని ఈరన్న, సింగం రాజేందర్, అఖిల్, సంజయ్, అరుణ్, చరిష్మా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ వహించండి

**– బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**
**– ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్**



**వరంగల్ సిటీ, మే19 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ వహించి వెంటనే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 16, హెల్త్ మరియు సానిటేషన్ 14, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 07, 4.టౌన్ ప్లానింగ్ 56, మంచినీటి సరఫరా 02 మొత్తం 99 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, ఏంహెచ్ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌండిన్య పరఫతి సంఘం బీమా అందజేత..



**సంగెం, మే 19 (ప్రజాజ్యోతి) :** మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన సంగెం కౌండిన్య పరఫతి సంఘం సభ్యుడు ఆగపాటి శ్రీనివాస్ గౌడ్ మృతి చెందగా సంఘం నిబంధనల మేరకు(భీమా)శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సోమవారం రోజున రూ.10వేలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరపతి సంఘం మండల ప్రతినిధులు గుళ్ళపల్లి ఉమెందర్ గౌడ్,చెరుకు యాదగిరి గౌడ్,గణకుడు మచ్చ వెంకన్న గౌడ్,సంఘం గవిచర్ల గ్రామ ప్రతినిధులు గుళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్,గ్రామ గౌడ సంఘం పెద్దలు మందపూరి కొమురయ్య గౌడ్,దొనికెల తిరుపతి గౌడ్,గుళ్ళపల్లి వెంకన్నగౌడ్,గడ్డం వెంకటేశ్వర్లుగౌడ్,గుళ్ళపల్లి రవి గౌడ్,గోపగాని రాజుగౌడ్,గోపగాని గుండయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ సుందరయ్య

**– అబ్బాయిపాలెంలో 40వ వర్ధంతి సభ**



**మరిపెడ, మే 19 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప పార్లమెంటు నేత,త్యాగశీలి ఆదర్శమూర్తి పీడత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమని సిపిఐ(ఎం) మండల నాయకులు కొండ ఉప్పలయ్య అన్నారు.సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో సుందరయ్య40వ వర్ధంతి సభ నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమిందారి కుటుంబంలో పుట్టిన సుందరయ్య అట్టడుగు వర్గాల పేద ప్రజల కోసం అనునిత్యం పనిచేశారని తెలిపారు.వందల ఎకరాల తన భూమిని పేదలకు పంచి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అంతేగాక పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించి కుటుంబ నియంత్రణ చేసుకొని ఈ దేశ ప్రజలందరికీ సేవ చేశారని గొప్ప త్యాగమూర్తులన్నారు.తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి రూపకర్తగా ఉంటూ అనేక దళాలకు నాయకునిగా పనిచేశారని వివరించారు. ఉత్తమ పార్లమెంటు నేతగా సేవలందించి పేద ప్రజల సమస్యలను పార్లమెంటులో వినిపించారన్నారు. అలాంటి మహనీయుని త్యాగాన్ని మర్చిపోకుండా స్మరించుకోవాలని కోరారు.నేటి యువతరం సుందరయ్య ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా నాయకులు చిప్పరపల్లి ఉపేందర్, నందిపాటి వెంకన్న,జిన్నా లచ్చయ్య, జిన్న మాధవి,జినక సైదులు,ఎర్ర వెంకన్న,ఎడెల్లి శ్రీను,రామన్న,నాగేష్, దుర్గయ్య,తప్పట్ల ఎల్లయ్య,అనిల్, సిహెచ్ మల్లయ్య,జ్యోతి,మల్లికాంబ, గంగ,తదితరులు పాల్గొన్నారు.

# మంగమ్మకు గణితశాస్త్రంలో డాక్టరేట్ ప్రదానం



**హసన్ పర్తి, మే 19(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని పరిమళకాలనికి చెందిన ఇప్ప మంగమ్మకు గణితశాస్త్రంలో డాక్టరేట్ పట్టా లభించింది. హైదరాబాద్ లోని అనురాగ్ యూనివర్సిటి డీన్ ప్రొఫెసర్ యం.ముత్తారెడ్డి హైదరాబాద్ లో మంగమ్మకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్డి) డిగ్రీ ప్రధానం చేశారు.ఇప్ప మంగమ్మ మానవీయ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వై.ధర్మేందర్ రెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ పరిశోధన శీర్షిక –" న్యూ మరికల్ సొన్యాషన్స్ ఆఫ్ ఎంహెచ్ డి హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ నానో ఫ్లూయిడ్ ఫ్లో ప్రాబ్లమ్స్ ఓవర్ ఎ ష్రింకింగ్, స్ట్రెచింగ్ సర్ఫేస్.. ఇతివృత్తం ఆధారంగా చేయబడింది.

ఇది ద్రవగతి శాస్త్రం, కంప్యూ టేషన్ హీట్ ట్రాన్స్ఫర్ రంగాల్లో వినూత్న ప్రయోగాలకు సహకురుస్తుంది. ఈ పరిశోధ నలో నానోద్రవాల ఎంహెచ్ డి ప్రవాహ లక్షణాలను విశ్లేషిస్తూ పరిశ్రమలు, ఇంజనీరింగ్ అనువర్తనాలకు సంబంధించి సంక్లిష్ట సరిహద్దు సమస్యలను పరిష్కరించేం దుకు ఆధు నిక సంఖ్యారీతి పద్ధతులను ఉపయోగించారు. ప్రస్తుతం డాక్టర్ ఇప్ప మంగమ్మ హుజురా బాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యంఆర్‌పిఎస్ నాయకులు



**హసన్ పర్తి, మే-19(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రం లోని డి కె ఎస్ గార్డెన్ లో హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు మేకల రాజన్న మాదిగ కూతురు ఆయన చిరంజీవి సౌభాగ్యవతి నవ్య, శ్రీనివాస్ ల వివాహం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎం ఎస్ పి జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నేతలు పుట్ట రవి మాదిగ, ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రేణుకుంట్ల దుర్గా ప్రసాద్ మాదిగ, దార సారయ్య ,మల్గారి ఆనందం మాదిగ, పుల్ల శోభన్ మాదిగ, రామంచ సంపత్ మాదిగ, అంబాల కుమార్ మాదిగ, రామంచ మల్లేష్ మాదిగ, రామంచ ప్రభాకర్ జయగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బోడ సాంబయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**– నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**



**మరిపెడ, మే 19 (ప్రజాజ్యోతి) :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కొర్రీలు పెట్టకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్ల సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరిపెడ మండలం నీలికుర్తి గ్రామ శాఖ సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..; ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జరిగే అవకతవకలపై అధికారులను నిలదీసి ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరే విధంగా కమ్యూనిస్టు కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలని పిలుపునిచ్చారు. నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించడంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని , ప్రజలలో భావోద్వేగాలను రెచ్చగొడుతూ పాలన చేస్తూ,రాజ్యాంగ వ్యవస్థలను సంక్షోభంలో నెట్టే విధానాలకు పాల్పడాన్ని ప్రజాస్వామికవాదులు ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు.నీలికుర్తి గ్రామ కార్యదర్శిగా అనపర్తి సత్యంను ఐదుగురినీ కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నీలికుర్తి గ్రామ కమిటీ సభ్యులు ఇటీవల ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్‌గా ఎన్నికైన; నల్లు సుధాకర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్ పోలేపాక వెంకన్న,గాడి పల్లి వెంకన్న మల్లేష్,శీను,రవి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం పొదుపు సంఘం అధ్యక్షులుగా సృజన్ రావు





**భీమదేవరపల్లి మే 19 ప్రజా జ్యోతి :** ధర్మారం పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా నిమ్మ శెట్టి రామ్ సృజన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండ లంలోని కొత్తకొండ పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు గాజుల సతీష్ నేతృ త్వంలో జరిగిన ధర్మారం గ్రామ పురుషుల పొదుపు సంఘం మహాసభలో అధ్యక్షునిగా రామ్ సృజన్ రావును, ఉపాధ్యక్షులుగా పప్పు రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాలకవర్గం సభ్యులు తెలిపారు. 07వ వార్షికోత్సవం పురస్కరించుకొని, ఘనకులు వార్షిక నివేదికను చదివి విని పించగా సంఘ సభ్యులు నివేదికను చప్పట్లతో ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గుర్రపు కుమార్ స్వామి, గూడేల్లి నాగరాజు, గాడి పెల్లి హరీష్, ఆవుల కుమారస్వామి, కాదాసు ప్రవీణ్, తాడూరి వరుణ్, ఈగ శ్రీనివాస్, పడాల సాయి, చల్ల కిరణ్‌ల తోపాటు సమితిగణకులు గజ్జల రవీందర్, సంఘ ఘనగులు దమ్మం పేట కుమారస్వామి, గోపగోని రవికుమార్లు తోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్పూర్తితో ఉద్యమించాలి

**– సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు**



**నర్సంపేట, ప్రజాజ్యోతి :** ప్రముఖ కమ్యూనిస్టు నాయ కుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొం దిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ–ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్ళ లో ముఖ్యులు సుందరయ్య. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారు అన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు.1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కంది కొండ రాజు బేంబెలి మలహల్ రావు, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,రుద్రరపు లక్ష్మి నాయకులు జగన్నాధం కార్తీక్, గణిపాక ఇంద్ర,యాక లక్ష్మి, ఎల్లయ్య, సంతోష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉద్యమించి భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షిద్దాం

**– డిబిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్**



**దామెర, మే 19 (ప్రజాజ్యోతి) :** ఐక్యంగా ఉద్యమించి భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షిద్దామని దళిత బహుజన ఫ్రంట్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్ పిలుపునిచ్చాడు. దామెర మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మే 20న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త నిరసనను విజయవంతం చేయాలని కోరారు. కార్పొరేట్ విధానాలను అమలు చేస్తున్న ఆర్ఎస్ఎస్ కనుసన్న ల్లోని బిజెపి విధానాలపై ఐక్యంగా ఉద్యమించి భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షిం చుకుందామని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ బద్ధంగా 11 ఏళ్ల మనువాద బిజెపి విధానాలను కల్పించిన హక్కులకు రక్షణ కరువైందన్నారు. కోటీశ్వరుల అప్పులు దేశంలో 40 శాతం మంది ప్రజల ఆస్తితో సమానమైందన్నారు. మరోవైపున 40 కోట్ల మంది భారతీయులు దారిద్ర రేఖకు దిగువన ఉన్నారన్నారు. బిజెపి విధానాలు కార్పొరేట్ దిగ్గజాలకు వరాలు కురిపిస్తూ కష్టజీవులపై భారాలు వేస్తుందన్నారు. స్వాతంత్రం కంటే ముందు నుండి మన కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బిజెపి సర్కార్ రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టులుగా మార్చిందన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఆర్టికల్ 19 ప్రకారం సంఘం పెట్టుకునే హక్కు, సంఘం చేసే హక్కు, కనీస వేతనం పొందే హక్కల, నుండి కార్మికులను దూరం చేస్తుందన్నారు. మే 20న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త నీరసనలో దళిత గిరిజనులు పాల్గొనాలని తెలిపారు.

# రైతులకు అందుబాటులో సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు

**– వ్యవసాయ అధికారి అల్లె రాకేష్**



**దామెర, మే 19 (ప్రజాజ్యోతి) :** రైతులకు అందుబాటులో సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులోకి ప్రభుత్వం తెచ్చిందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి అల్లె రాకేష్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పంటపొలాల్లో నేల సారవంతాన్ని కాపాడుకోవడానికి, పునరుద్ధరిం చడానికి దోహదపడే పచ్చిరొట్టె ఎరువులు అయిన జీలుగ మరియు జనుము విత్తనాలను సబ్సిడీపై అందుబాటులో ఉంచింది. హనుమకొండ మండలంలోని వడ్డేపల్లి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రము నందు జీలుగ మరియు జనుము విత్తనాలు సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. జీలుగ 30 కిలోల బ్యాగుకు సబ్సిడీ మినహాయించి రైతు వాటా కింద రూపాయలు ?2137.50/- చెల్లించవలసి ఉంటుంది. జనుము 40 కిలోల బ్యాగుకు సబ్సిడీ మినహాయించి రైతు వాటా కింద రూపాయలు ? 2510.00/- చెల్లించవలసి ఉంటుంది. జీలుగ మరియు జనుము విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు లను సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద సమర్పించి జీలుగ విత్తనాల కొరకు పర్మిట్ ను పొంది వడ్డేపల్లి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రము నందు విత్తనాలు పొందగలరని కోరారు. రైతుల సౌకర్యార్థం ఊరుగొండ సొసైటీ ద్వారా కూడా ఈ సబ్సిడీ విత్తనాలు అందించడానికి ప్రయత్నం చేస్తున్నట్టు ఏవో పేర్కొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**భీమదేవరపల్లి మే 19 ప్రజాజ్యోతి :** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే ప్రోగ్రామ్ లో భాగంగా ఈనెల 21న ఉదయం 10 గంటలకు భీమదేవరపల్లి గ్రామ పంచాయతీ నందు నిర్వహించబడును అని వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు..శాస్త్రవేత్తలు హాజరవుతున్న సందర్భంగా రైతులందరూ ,అధికారులు అధిక సంఖ్య లో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎల్. పద్మ మాట్లాడుతూ ఈనెల 22న గట్ల నర్సింగాపూర్, 23న కొత్తకొండ, 24న ముత్తారం, 28న కొప్పూర్, తో పాటు తదితర గ్రామాల్లో శాస్త్రవేత్తలతో రైతులకు సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా మండల రైతులకు జీలుగా విత్తనాలు సబ్సిడీ లో ముల్కనూరు ఆగ్రోస్లో ,నవ క్రాంతి ఫార్మర్ ప్రొడ్యూసర్ లిమిటెడ్ మాణిక్య పూర్ లో అందుబాటులో ఉన్నవి .ఈరోజు నుంచి ఇవ్వడం జరుగుతుంది. జీలుగా విత్తనాలుకావలసిన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వెళ్లగలరు దర 2150/...30 కిలోల బ్యాగ్ ఉన్నాయి .అవసరమైన రైతులు ఉపయోగించుకోగలరని వ్యవసాయాధికారి తెలిపారు.

# సీనియర్ రిపోర్టర్ పులుగు కరుణాకర్ మృతి



**భీమదేవరపల్లి, మే 19 ప్రజా జ్యోతి :** ప్రముఖ సీనియర్ రిపోర్టర్ పులుగు కరుణా కర్ (50) అనారోగ్యంతో మృతిచెందారు. ఇటీవల షుగర్ తీవ్రమైన స్థాయికి చేరుకో వడంతో ఆయన ఊపిరితిత్తులు, కాలేయం దెబ్బతిన్నాయి. ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్రమంలో ఈ నెల 12వ, తేదీ సాయంత్రం హనుమకొండ నుండి తిరిగి వస్తుండగా బైక్పై ప్రయాణిస్తున్న సమయంలో అదుపుతప్పి కిందపడిపోవ డంతో తీవ్ర గాయాలయ్యాయి. తక్షణమే హనుమకొండ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు.పులుగు కరుణాకర్ పత్రికా రంగంలో ఓ ప్రత్యేక ముద్ర వేసిన వారు. కరుణాకర్ మృతి పట్ల మండల పాత్రికేయులు సంతాపం తెలిపారు.

## సుందరయ్య ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

నాంపల్లి,మే,19(ప్రజాజ్యోతి): మండలంలోని సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్



పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా, సిపిఎం నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ, అసమానతలు లేని వర్గ రహిత సమాజం కోసం, తన పేరు చివర ఉన్న రెడ్డి తొలగించుకుని సుందరయ్యగా సుప్రసిద్ధులు, అయ్యారు. యావదాస్తిని వ్యవసాయ కార్మికులు దళితుల కోసం పంచి పెట్టి ఆదర్శంగా నిలిచారు. భారతదేశ తొలి ప్రతిపక్ష నాయకుడిగా సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లేవారు. దేశంలోని శ్రామిక అణగారిన వర్గాలే తమ పిల్లలుగా ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన నిస్వార్థ ఆదర్శ దంపతులన్నారు. నేటి యువతరం రాజకీయ నాయకులు ఆయన ని ఆదర్శంగా తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, గడ్డం గురుమూర్తి, గాదెపాక మధు, తేజ యాదయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన తాజా మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి

నాంపల్లి,మే,19(ప్రజాజ్యోతి): మండలంలోని లింగోటం గ్రామానికి చెందిన నూనె




సత్తమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి నాంపల్లి తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు ఏవి రెడ్డి పాల్గొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ లు అంగిరేకుల పాండు, అబ్బనబోయిన చందు యాదవ్, కో ఆపరేటివ్ చైర్మన్ యాదయ్య గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ నక్క శేఖర్, త్రివేణి సంగం సొసైటీ అధ్యక్షుడు ఈద శేఖర్, కోరే శివ దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ మృతి పట్ల నివాళులు

కోదాడ టౌన్ ,మే 19 (ప్రజా జ్యోతి):




భారత్ పాకిస్తాన్ యుద్ధంలో మృతి చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి దేశానికి తీరని లోటు అని లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భవనంలో ఏజెంట్ల సంఘం నాయకులు, కార్యాలయ ఉద్యోగులతో కలిసి వీరమరణం పొందిన మురళి నాయక్ చిత్రపటానికి పహాల్గంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన ఎల్ఐసి మేనేజర్ సుశీల్ నాథనియల్, ఏజెంట్ సంతోష్ జగదేల్ తో పాటు మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురళి నాయక్ చిన్నతనంలోనే సైన్యంలో చేరి దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేశారని నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. మురళి నాయక్ మృతి దేశానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేష్, కోశాధికారి సోందుమియా, సూర్యనారాయణ, నాగిరెడ్డి, మధుర వెంకటరెడ్డి, పి వెంకటాద్రి డి వో లు సైదా, రమేష్, ఏడిఎం సంజీవయ్య, విజయ శంకర్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర గోవిందమాంభ ల కళ్యాణం

నాగారం మే 19 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామములోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 30 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ మాత గోవిందమాంభ ల కళ్యాణం డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ తంతును పౌరోహితులు శ్రీ గణేష్ శర్మ



నిర్వహించారు . సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర గోవిందమాంభ లఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం 900 మంది కి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.పోతులూరి వీరబ్రహ్మేంద్ర గోవిందమాంభ స్వామివార్లను గ్రామములో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజుచామంతి నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు దేవాలయ చైర్మన్ మేడోజు పోతులూరాచారి ఆకుల వెంకటయ్య బొల్లు వీరయ్య మేడోజు రామబ్రహ్మం మేడోజు ఆంజనేయులు ఆకుల శ్రీనివాస్ మామిడి సత్యనారాయణ మేడోజు పోతులూరాచారి బుర్రకథ బృందం సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శతఘటాభిషేకం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 19(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో



గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 2 వ రోజు సోమవారం వేద పండితులు ఫణి కుమారాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా శతఘటా భిషేకం నిర్వహించారు.శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి ప్రత్యేకము గా పంచామృత అభిషేకం తో పాటు హెూమం నిర్వహించారు.హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో



సుందరకాండ పారాయణం నిర్వహించారు.దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా 3 వ రోజు మంగళవారం లక్ష మల్లె పుష్పార్చన ఈనెల 21 బుధవారం 4 వ రోజు లక్ష నాగవల్లి దళార్చన( తమలపాకులతో) ఈనెల 22 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం,స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు.తదుపరి ఆరగింపు మంగళాశాసనం,తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, అర్చకులు దరూరి రామానుజ చార్యులు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు భక్తులు వెంపటి సురేష్ పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తొనుకునూరి వెంకటేశ్వర్లు, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, కొత్త రజిని, గుండా భవాని, నోముల విమల తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులకు ఆదేశం

నల్గొండ మే 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా





త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సుమారు (97) మంది ఫిర్యాదుదారులు వారి పిర్యాదులను సమర్పించగా, అందులో జిల్లా అధికారులకు సంబంధించి (44), రెవెన్యూ అంశాలకు సంబంధించి (53) ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా ఈ ఫిర్యాదులలో ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలకు సంబంధించినవి ఎక్కువగా ఉండగా, ఉద్యోగం, ఉపాధి, తదితర అంశాలు, భూములకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అయితే ఫిర్యాదుదారులు ప్రతి వారం పెరుగుతూ వస్తున్నందున జిల్లా అధికారులు ప్రత్యేకంగా ఈ అంశంపై శ్రద్ధ తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ వారంలో వచ్చిన ఫిర్యాదులు అదేవారం పరిష్కరించేందుకు కృషి చేస్తే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందని, ఆ విధంగా కింది స్థాయిలో సైతం అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదు పై తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుకు తెలియజేయాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఎందుకు కాలేదో స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కొన్ని ఫిర్యాదులను అక్కడే పరిష్కరించగా, మరికొన్నింటికీ ఎండార్స్మెంట్ ఇస్తూ సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన్యా పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా నిర్దేశించిన సమయంలోగా లబ్ధిదారులకు అందించేలా చూడాలని కోరారు. భవిత కేంద్రాలలో సౌకర్యాలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు, వేసవి తీవ్రత ఉన్నందున తాగునీరు, విద్యుత్తు, టి ఎస్ ఐ పాస్, టి ప్రైడ్ అంశాలపై సమీక్షించారు. భవిత కేంద్రాల ప్రతిపాదనలన్నిటిని వెంటనే సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, చందూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను స్వీకరించారు.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ప్రవేశాని కై అర్హులైన విద్యార్థులు దగ్గర్లోని మైనార్టీ విద్యాసంస్థలలో సంప్రదించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): మైనార్టీ విద్యాసంస్థల్లో 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ప్రవేశాని





కై అర్హులైన విద్యార్థులు దగ్గర్లోని మైనార్టీ విద్యాసంస్థలలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో మైనారిటీ విద్యాసంస్థలలో విద్యార్థుల ప్రవేశానికి అవగాహనకై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లాలో 13 మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, వీటిలో 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు ఒక్కో తరగతి లో సుమారు 60 వరకు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులతో ఈ ఖాళీ సీట్లను భర్తీ చేయడం జరుగుతుందశని, ప్రవేశ ప్రక్రియ ఇదివరకే పూర్తయినప్పటికీ, ఖాళీలు ఉన్నందున ముందుగా వచ్చిన వారికి ముందుగా సీట్లు ఇచ్చే పద్ధతిని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ మైనార్టీ విద్యా సంస్థలలో సీటు సాధించిన విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను, ప్రత్యేకించి వసతి, భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లాలో (6) మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, వాటిలో మూడు బాలురకు, మూడు బాలికలకు ఉన్నాయని, ఆయా తరగతులలో ప్రవేశం కోసం విద్యార్థులు ఆధార్ కార్డ్,స్టడీ సర్టిఫికెట్, కండక్ట్ సర్టిఫికెట్,రికార్డ్ షీట్ లేదా టిసిని జత చేయాలని,అలాగే తల్లిదండ్రుల ఆదాయం ,కులం ధ్రువపత్రాలు జత చేయాలని చెప్పారు. జూన్ 12 లోపు మైనారిటీ పాఠశాలల్లో ప్రవేశం పొందే విధంగా అవసరమైన వారు దగ్గరలోని మైనార్టీ పాఠశాల ను సంప్రదించాలన్నారు. ఇదివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోనప్పటికి, సీట్లు ఉంటే ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల దగ్గర్లో ఉన్న మైనార్టీ పాఠశాలలో లేదా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల రీజినల్ కో-ఆర్డినేటర్ సెల్ నెంబర్ 7331170877 ను సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మైనార్టీ విద్యాసంస్థల జిల్లా అధికారి విజయేందర్ రెడ్డి, ఆర్ సి ఓ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

హాలియా,మే19(ప్రజా జ్యోతి) :

పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఉన్నధని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి రైతు వేదికలో 132 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 32 లక్షల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్లకు ఇబ్బందులు పడవద్దని ప్రభుత్వం ప్రతి ఆడపిల్ల పెళ్లికి కానుకగా అందజేస్తుందని తెలిపారు.మహిళలు ఈ డబ్బులను వృధా చేయకుండా అవసరాలకు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ రఘు,తక్కెళ్ళపల్లి సైదులు,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,చేరుపల్లి ముత్యాలు,పాండు నాయక్ యాచారం గ్రామ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి గాయాలు

నాగారం మే 19 ప్రజా జ్యోతి:

రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి గాయాలైన సంఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామ శివారులోని సూర్యాపేట - జనగాం జాతీయ 365 బి రహదారి పై చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన ప్రకారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం ఇస్తలపురం గ్రామానికి చెందిన మున్న ప్రవీణ్ పల్సర్ 125 బైక్ పై తిరుమలగిరి వైపు వెళ్తూ



అటువైపు వెళుతున్న లారీకి వెనుక భాగంలో వేగంగా ఢీకొట్టడంతో ఎడమ కన్ను భాగంలో బలమైన గాయం కావడంతో నాగారం మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి గాయపడిన వ్యక్తి 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.

## " ప్రజాజ్యోతి వార్తకు స్పందన "
## రేషన్ కార్డు వద్దని రాసి ఇవ్వాలన్న నిబంధన ఎత్తివేత

### కావాలని కోరిన వారి పేర్లు రేషన్ కార్డు నుంచి తొలగింపు
### కొత్త కార్డుకు ఆన్లైన్ లో దరఖాస్తు పెట్టుకోవాలని తహసిల్దారు సూచన
### రేషన్ కార్డు సైట్ ఓపెన్ కావడం లేదంటున్న ప్రజలు
### ప్రజాపాలన లో దరఖాస్తులు పెట్టాము మళ్లీ దరఖాస్తులు ఎందుకంటున్న ప్రజలు

సంస్థాన్ నారాయణపురం, మే 19, (ప్రజాజ్యోతి) :

" రేషన్ కార్డు వద్దని రాసివ్వండి" అంటూ ప్రజాజ్యోతి పత్రికలో ఆదివారం నాడు వచ్చిన వార్తకు సంస్థాన్ నారాయణపూర్ మండలం తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి స్పందించారు. సోమవారం నుంచి పాత రేషన్ కార్డు లో నుంచి పెళ్లైన వారి




పేర్లను తొలగించాలని కోరిన వారందరి పేర్లు ఎటువంటి నిబంధనలు లేకుండానే తొలగింపు ప్రక్రియ చేపట్టాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. తాహసిల్దారు సూచన మేరకు కార్యాలయానికి వెళ్లిన వారి పేర్లను ఎటువంటి నిబంధనలు లేకుండానే తొలగింపు ప్రక్రియ నిర్వహించారు. అలాగే కొత్త రేషన్ కార్డు కోసం గతంలో దరఖాస్తు చేసినా మళ్లీ మీ సేవలో దరఖాస్తు పెట్టాలని సూచించారు. కానీ మీ సేవలో సోమవారం ఈ సైట్ ఓపెన్ కాలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రజాపాలన లో తాము దరఖాస్తు చేశామని మళ్లీ దరఖాస్తు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తాము గతంలో ఇచ్చిన దరఖాస్తు ప్రకారమే కొత్త కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

## ఈటూరు బొడ్రాయి మహెూత్సవంలో శాంతి కళ్యాణం

నాగారం మే 19 ప్రజా జ్యోతి:

మండల పరిధిలోని ఈటూరు గ్రామములో అత్యంత వైభవోపేతంగా గ్రామస్తులంతా ఏకధాటిపై బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టాపనకు సోమవారం



వైదికంగా బ్రహ్మశ్రీ కొండగడప హరిప్రసాద్ శర్మ పురోహితులు కాశీ లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో మూడవ రోజు గణపతి పూజ పుణ్యాహవాచనం బీజనాస్యం యంత్ర స్థాపన నాభిశిలా ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట హెూమము బలి పూర్ణాహు తి కుంబాభిషేకములు శాంతి కళ్యాణం ఆశీర్వచనం గ్రామ దేవతకు పంచా బోనాలు ధూప దీప నైవేద్యాలు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆచార్యులు శేషగిరి కాశివేణు శాస్త్రి గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

భూదాన్ పోచంపల్లి, మే 19 (ప్రజాజ్యోతి):

పట్టణ కేంద్రానికి చెందిన చేరాల హిందూజా ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతుంది. ఆర్థిక స్తోమత లేక అల్లాడిపోతున్నా హిందూజా కుటుంబానికి సోమవారం రోజున పోచంపల్లి లోని ఎస్ ఎస్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన 66,570 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఏ షరీఫ్, వంగూరి క్రాంతికుమార్, చేరాల లింగస్వామి, వేముల సుమన్ గౌడ్, చేరాల కిరణ్ చేరాల విక్రమ్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి రెండో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు కళ్యాణ మహోత్సవం



మాచారెడ్డి ప్రజా జ్యోతి మే 20 శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ గ్రామంలో జరుగుచున్న రెండో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడిలో నవకల్యాల అభిషేకంతో పూణావతి తో కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా చూడముచ్చటగా అన్నుల పండుగ జరిగింది ఇట్టి కార్యక్రమంలో వేదపండితులు మంత్రోచ్చారణతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి జీలకర్ర బెల్లం శ్రీ లక్ష్మీనరసింహ అమ్మవారి తలపై పెట్టడం జరిగింది అనంతరం అమ్మవారికి మంగళ ధారణ చేయడం జరిగింది వివానంతరం ఓడిబియ్యం పోసి తన మొక్కులు చెల్లించుకున్నారు

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 19. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై అర్జీలు అందాయి. సోమవారం ప్రజావాణి లో (96) అర్జీలు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి రాత పూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బాలును సన్మానించిన శ్లోక పాఠశాల యాజమాన్యం

– జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకోవడం అభినందనీయం




కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 19. కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు వెలుగు జాతీయ పురస్కారాన్ని పొందిన సందర్భంగా శ్లోక ఇన్నోవేటివ్ పాఠశాల సెక్రటరీ,కరస్పాండెంట్ జలిగామ శ్రీకాంత్ సన్మానించడం జరిగింది. సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని,రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు,సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. శ్లోక పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించండి: సిపిఎం పార్టీ డిమాండ్



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 19 స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలలో అనేక సమస్యలు ఎదురైతున్నాయని త్రాగునీటి సమస్యతోపాటు మురికి కాలువల పారిశుభ్రత అస్తవ్యస్తంగా మారినాయని విద్యుత్ సమస్య గ్రామ పంచాయతీలలో నిధులు లేక పారిశుద్ధ కార్మికులకు వేతనాలు రెండు మూడు నెలలు గడుస్తున్నాయని కొన్ని గ్రామాలలో నూతనంగా సీసీ రోడ్లు వేశారు కానీ క్యూరింగ్ మరిచిపోయినారని దానివల్ల గ్రామల్లో అనుకోరాని సమస్యలు వచ్చినప్పుడు గ్రామానికి దిక్కు అయినా సర్పంచ్ వార్డ్ మెంబర్లు లేక ప్రజలు సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి నెలకొందని అని ఆయన అన్నారు. చాలా గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడంలో గ్రామపంచాయతీ పాలకవర్గము లేక గ్రామసభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీర్మానం చేయాలన్న పాలకవర్గం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని గ్రామీణ ప్రాంత ప్రజలు వచ్చే జూన్ నెల వర్షాకాలం సమీపిస్తుండటంతో గ్రామాలలో వర్షానికి శానిటైజేషన్ , క్లోరినేషన్ చేపట్టకపోతే ప్రజలు మసుచి ,కలరా ,డెంగి, అనేక అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కావున గ్రామీణ స్థాయిలో అనేక సమస్యల దృష్టిలో ఉంచుకొని జూన్ నెలలో స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహించకపోతే గ్రామీణ స్థాయిలో ఎదుర్కొనే సమస్యలన్నింటికీ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని సురేష్ గొండ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి.. రైతుకు తప్పిన ప్రమాదం



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 19 విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన పిట్లం మండలం సీతారాం తండా శివారులో ఆదివారం చోటు చేసుకుంది.రైతు మేగవత్ లింబాజీకి చెందిన గేదె మేత మెస్తుండగా ఒక్కసారిగా 11కేవి విద్యుత్ లైన్ తెగి దానిపై పడింది.ఈ ప్రమాదంలో గేదె అక్కడక్కడే మృతి చెందింది. అదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన సమయంలో యజమాని లింభాజీ దూరంగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. గేదె విలువ సుమారు 80000 ఉంటుందని రైతు వాపోయారు.

## మోక్ష హాస్పిటల్ ప్రారంభోత్సవం



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 19: కామారెడ్డి పట్టణ పాతగిరెడ్డి హాస్పిటల్ కాంప్లెక్స్ లో నూతనంగా ఆధునికత సౌకర్యాలతో అదేవిధంగా ఆధునికత టెక్నాలజీతో ఈరోజు మోక్ష హాస్పిటల్ ఓపెన్ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. డాక్టర్ వీరభద్ర స్వామి మాట్లాడుతూ, నేను ఎంబిబిఎస్ ఎండి జనరల్ ఫిజీషియన్, అని తెలిపారు. నాకు ఆరు సంవత్సరాల నుంచి ఏడు సంవత్సరాలు ఎక్స్పీరియన్స్ ఉందని, గోదాం రోడ్ లో ఈ మోక్ష హాస్పిటల్ లో ఒక ప్రాపర్ ఐసియు, మరియు, కామారెడ్డి చుట్టుపక్కన ఉన్న ప్రాంతాల నుండి వచ్చి ఈరోజు నుంచి మే 31 తారీకు వరకు ఫ్రీ టెస్టులు చేపడతాయని తెలిపారు.

### మాదిగ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం





కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 19: కామారెడ్డి సదాశివ నగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన బుర్రి ఆశయ్య గత కొద్దిరోజులుగా పసిరికలతో బాధపడుతూ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. అతని కుటుంబాని మాదిగ సేవా సమితి ఆధ్వర్యంలో సేవాసమితి సభ్యులు కలిసి తమకు తోచిన రీతిలో డబ్బుని సేకరించి బాధితులకు డబ్బులు 2600/-రూపాయలు మర్కల్ గ్రామానికి చెందిన సిద్ధం మధుకర్ .మరియు కన్నపురం దేమె రాజలింగం మరియు మర్కల్ గ్రామానికి చెందిన మాదిగ సేవా సమితి గ్రూపు సభ్యుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది

### తండ్రి మందలించాడని కొడుకు మృతి



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి మే 19 ఇంట్లో ఉరి వేసుకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన నిజాంసాగర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. నిజంసాగర్ మండలంలోని చిన్న ఆరేపల్లికి చెందిన కొక్కుల రాకేష్ (20) తెల్లవారుజామున అందాజా ఐదు గంటల ప్రాంతంలో ఊరి వేసుకొని మరణించాడు. నిజాంసాగర్ ఎస్ ఐ శివ తెలిపిన వివరాల ప్రకారం... రాజేష్ తరచుగా ఫోన్ మాట్లాడుతున్నాడని తండ్రి మందలించాడు. దీనికి మనస్థాపం గురైన రాకేష్ సోమవారం ఉదయం పూట సూసైడ్ చేసుకున్నట్టు తెలిపారు

### సీఎం సహాయనిధి పేదలకు వరం



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 19 మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా గ్రామానికి చెందిన రాచటే వార్ సంగీతకు సోమవారం రూ. 60.000 సీఎంఆర్ఎఫ్ చెక్కును మద్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దారస్ సాయిలు,యువ నాయకుడు సోమావార్ మహేష్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమావార్ మహేష్ మాట్లాడుతూ... జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సహకారంతో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయని అన్నారు. సీఎం సహాయ నిధి నుండి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగానిలుస్తుందన్నారు.మంజూరు చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడుదారస్ సాయిలు, సోమావార్ మహేష్ ,రాచటే వార్ హన్మంత్ రావ్, రాచటేవార్ ,నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మారిన వాతావరణం.. వర్షానికి పొలాలల్లో కనిపించిన జింకలు

– తన చరవాణిలో చిత్రికరించిన మాజీ ఎమ్మెల్యే షిండే



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 19 జుక్కల్ నియోజకవర్గంలో ఉక్కపోతలు, వేడిగాలులతో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. బిచ్కుంద మండలం లోని దేవడా గ్రామం వద్ద సోమవారం కురిసిన వర్షానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వర్షం పడటంతో ప్రధాన రహదారి పక్కన పొలాలల్లో జింకలు చల్లటి వాతావరణంలో కనువిందు చేసాయి.అటుగా వెళ్తున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తన చరవాణిలో చిత్రాలను బందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

– కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మహేందర్ రెడ్డి



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 19 పెద్ద కొడపగల్ మండల పరిధిలోని కాటేపల్లి, జగన్నాథ్ పల్లి,లింగంపల్లి గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మహేందర్ రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డి కలసి భూమి పూజ చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.."కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది" అని తెలిపారు.జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావ్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన నమూన వేయడం జరిగిందాని తెలిపారు. "పేదలకు గృహ సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీ కాంత్ రెడ్డి, నాయకులు మోహన్ ,మల్లప్ప పటేల్ ,పంచాయతీ కార్యదర్శులు రాజేందర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## విద్యాసంస్థల యాజమాన్యాలకు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మీ 19: కామారెడ్డి జిల్లా లోని విద్యా సంస్థల యాజమాన్యాలకు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమన్నీ నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాలలో స్కూల్ బస్సు ప్రమాదాలు తక్కువగా జరిగాయని, ఈ సంవత్సరం స్కూల్ బస్సు ప్రమాదాలు జరకుండా డ్రైవర్లు, యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ వద్ద పిల్లలు రోడ్డు దాటునపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, స్కూల్ బస్సులను తగిన మరమత్తులు చేసుకొని ఫిట్నెస్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హోరీమ్ గార్డ్స్ స్కూల్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి మందిరం విగ్రహ ప్రతిష్ట





బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 19. బాన్సువాడ మండలం ఇబ్రాహీంపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వీరాంజనేయ స్వామి మందిరం విగ్రహ పున ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బాన్సువాడ పట్టణం కల్కి చెరువు కట్ట హనుమాన్ సాయి ఆలయం యొక్క 15 వ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. మండల ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు పాల్గొన్నారు

## కోర్టు పేచీలకు గైర్హాజరు రిమాండ్ విధింపు



ఎల్లారెడ్డి మే- 19 ( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న ధరావత్ రమేష్, మక్కల గంగాధర్ గత కొన్ని రోజులుగా కోర్టు పేచీలకు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో ఎల్లారెడ్డి మేజిస్ట్రేట్ వారిపై నాన్‌బెయిలబుల్ వారంట్లు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ వారెంట్లను అమలు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు, నిందితులను కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం మేజిస్ట్రేట్ ఇద్దరు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎస్ఐ బి. మహేష్ మాట్లాడుతూ కోర్టు పేచీలకు హాజరుకాని వ్యక్తులు కోర్టు ధిక్కరణకు పాల్పడిన వారిగా పరిగణించబడతారు. అలాంటి వ్యక్తులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు.

# దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత

## వైభవంగా స్వామి పాద పూజ

## రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి





కొల్చారం ప్రజాజ్యోతి : దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని రంగంపేట్ ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి భక్తులకు సూచించారు. సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో స్వామి శిష్యుడు సిరిమామిడి పాండు రంగాచారి పద్మ దంపతులు భక్తి భావంతో శివాలయంలో గ్రామ పురోహితులు కొలాచల శ్రీనివాస్ శర్మ,హర్ష వర్ధన్ శర్మ వేదమంత్రముల మధ్య .శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం పాదపూజ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీమాధవానంద సరస్వతి స్వామి వారు భక్తులనుద్దేశించి మాట్లాడుతూ కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద పదం పాదం లేదా పాదాలను సూచిస్తుంది. మనం గౌరవించే వ్యక్తిని పాద పూజ అంటారు. సదాశివుడు శ్రీ గురుగీతగా పిలవబడే ఆగమంలో దేవికి "ధ్యానంల గురోమృతి పూజిమ్ల గురో పద మంత్ర మాల గురోర్వ్య ముక్తింల గురో కృపా" అని వెల్లడిస్తుంది. ఆరాధన యొక్క ప్రారంభ మూలం గురుపాదం, గురువు యొక్క పాదాలు మరియు మంత్రానికి మూలం గురు వాక్యం, గురువాక్యం. గురు మూర్తి, గురువు యొక్క మూర్తీభవించిన రూపం, ధ్యానం (ధ్యానం) యొక్క మూలం మరియు సారాంశం. గురుకృపా, గురువు యొక్క దయ మరియు కరుణ స్వాతంత్ర్యానికి ప్రారంభ కారణం కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద వదం పాదం లేదా పాదాలను సూచిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, వడ్ల ప్రభాకర్,, రామకృష్ణ గౌడ్,అశోక్ గౌడ్, ర్యాగల్ల వీరయ్య, గంగసాని రాజిరెడ్డి, అశోక్, బొజ్జ వెంకటరమణ, దశరథ,రాములు అశోక్,అశోక్,రితిన్, తమ్మలి అనంతరాజ్,విఠల్ సంతోష్,నవీన్, బొజ్జ వీరేశం,నర్సిములు,సంతోష్, రామానుజం, మల్లయ్య,రామాగౌడ్,కొండల్ రావ్, పోచయ్య, నారాయణ, సిద్ధిరాములు,బూదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇష్ట రాజ్యాంగ కొండలను పిండి చేస్తున్న బడా కాంట్రాక్టర్లు...

- టి జి ఐ ఐ సి భూమికి మాత్రమే రోడ్లు విద్యుత్ లైను ప్లాట్లు హద్దులు చూపించడం మాత్రమే అధికారుల బాధ్యత
- పరిశ్రమ భూములలో పనిచేయాలంటే తప్పనిసరి అనుమతులు తీసుకోవాలి
- కొండాపూర్ పారిశ్రామిక వాడలో మాత్రం బడా కాంట్రాక్టర్ల దే ఇష్టారాజ్యం
- కొండాపూర్ పారిశ్రామికవేత్తలు నమ్మి సూపర్వైజర్లను ఏర్పాటు చేస్తే ఇక్కడి కాంట్రాక్టర్ సూపర్వైజర్లకు కమిషన్లు ఇస్తూ అడ్డగోలుగా అనుమతులు లేకుండా పనులు నిర్వహిస్తున్నారు
,- అయ్యా కలెక్టరు ఇల్లీగల్తుందపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు.



మనోహరాబాద్, మే 19 ( ప్రజా జ్యోతి ) కొండలను పిండి చేస్తూ బడా కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా మొదలైంది. టి జి ఐ ఐ సి బాధ్యత ఏంది అంటే ఒక్క పారిశ్రామికవేత్త పరిశ్రమ కోసం భూమి కొనుగోలు చేస్తే టి జి ఐ ఐ సి అధికారులు సదరు భూమి కొన్న పారిశ్రామికవేత్తకు రోడ్లు వేయడం విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి ఇవ్వడం టి జి ఐ ఐ సి అధికారుల బాధ్యత కానీ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ పారిశ్రామికవాడలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ పడ కాంట్రాక్టర్లు చెలరేగిపోతున్నారు. ఒక పరిశ్రమకు సంబంధించి ఒక ప్లాట్ క్లీన్ చేయాలంటే అందులో ఉన్న కొండల కోసం మట్టి వేయాలన్న బోరు బావి తవ్వాలన్న తప్పనిసరి ప్రభుత్వానమ్మతులు అవసరం. కానీ ఇవేమీ జరగకుండా పరిశ్రమలో పనిచేసే సూపర్వైజర్లకు కమిషన్లు ఇస్తూ ఇష్టారాజ్యంగా బడా కాంట్రాక్టర్లు పనులు చేసుకుంటూ పోతున్నారు. ఇల్లీగల్ దందాలు నడుస్తుంటే మైనింగ్ అధికారులు ఏ ఒక్కరోజు చూసినట్లు కనిపించలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అయ్యా జిల్లా కలెక్టర్ ఇల్లీగల్ దందా చేసే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందేనా అని పలువురు వాపోతున్నారు. ఇల్లీగల్ ద అందాలు చేస్తున్నారంటే లక్షల్లో సంపాదన చేసుకొని పారిశ్రామికవేత్తలు నమ్మిన సూపర్వైజర్ కమిషన్ లిస్టు ఇక్కడి కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

# చాకరిమెట్ల దేవస్థానం లో నేడే వేలం పాట

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 19: శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో టెంకాయలు,పూజ సామాగ్రి వేలం పాట నేడే నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ,ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ,కార్యనిర్వకధికారి సార శ్రీనివాస్ తెలిపారు,శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో గల అభయారణ్యంలో స్వయంభుగా వెలిసిన శ్రీ సహకారం ఆంజనేయస్వామి దేవస్థానం లో ప్రతి ఏటా నిర్వహించే వేలం పాటను 2025-2026 సంవత్సరానికి గాను, ఈరోజు ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు,వేలం పాటలో పాల్గొనాలి అనుకున్నవారు,ఒక పాస్ ఫోటో,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్,రెండు బ్యాంక్ చెక్కులు,వంద రూపాయల బాండ్ పేపర్,లతోపాటు శ్రీ సహకారాంజనేయ స్వామి దేవస్థానం పై లక్ష రూపాయల డిపాజిట్ డిడి,లేదా నగదు రూపంలో తీసుకొని వేలంపాటకు గంట ముందు దేవస్థానం వద్దకు రావాల్సిందిగా దేవాదాయ ధర్మదాయ శాఖ,ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ,కార్యనిర్వాహక అధికారి సారా శ్రీనివాస్ తెలిపారు,



# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

## కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్



భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కి వచ్చి మనకు దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదా రుడికి జవాబుదారితనంతో పని చేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు నాణ్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మనకు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ భూ లవాదేవీల సంబంధిత దరఖాస్తులు , పెన్షన్ల మంజూరు దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి ధరణి దరఖాస్తులు,12 ఇందిరమ్మ ఇండ్లు 13, రేషన్ కార్డుకు సంబంధించి-03 ఇతర సమస్యలు -34 మొత్తం 62 ప్రజావాణిద దరఖాస్తులు స్వీకరించ నైనదని తెలిపారు వీటిని వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నర్సాపూర్/శివంపేట (ప్రజాజ్యోతి) శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో 10 లక్షల రూపాయల



వ్యయంతో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో పది లక్షల రూపాయలు సాక్ష్యం కావడం జరిగిందన్నారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బండారి నాగేష్, బుర్ర మురళి గౌడ్, మధు, సతీష్, నర్సింలు, హనుమంత్, రవీందర్, విష్ణు, లచ్చయ్య పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

చేర్యాల,మే19 (ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణంలోని వార్డుల పర్యటనలో భాగంగా సోమవారం రోజున గాంధీ చౌరస్తా యందు నిర్మాణంలో ఉన్నటువంటి బ్రిడ్జి పనులను పరిశీలించారు చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్. రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని



పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు కమిషనర్ ఆదేశించారు.మొన్న కురిసిన వర్షానికి సం బంధించి ఏర్పడ్డ పరిస్థితులను, ప్రజల ఇబ్బందులను తెలుసుకుని డీ వాటరింగ్ పంపు ఏర్పాటు చేసి నిలిచిన నీటిని తీసివేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు,ప్రజలు,కాంట్రాక్టర్

# ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ

జగదేవపూర్: మే 19(ప్రజాజ్యోతి) ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు తేది 20నుండి 24వరకు వృత్యంతర శిక్షణ జగదేవపూర్ బాలికల పాఠశాల యందు ఉంటుందని మండల విద్యాధికారి శ్రీ యం మాధవరెడ్డి గారు మండల వనరుల కేంద్రం లో ఏర్పాటు చేసిన యం ఆర్ పి ల సన్నాహాక సమావేశంలో తెలిపారు. ఈ శిక్షణ లో ఈ విద్యా సంవత్సరం పాఠశాల కార్యక్రమాలు, ఎఫ్ ఎల్ ఎన్, అన్ని పాఠ్య పుస్తకాల పాఠ్యంశ నిర్మాణ క్రమం పై పూర్తి అవగాహన కల్పిస్తూ, కృత్యాధారణ బోధన పై పూర్తి అవగాహనా కల్పిస్తూ ఉ పాధ్యాయుల్లో ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను ప్రదర్శిస్తారని దీనికి ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ జి టీ లందరు తప్పకుండ హాజరు కావాలని చెప్పారు ఈ కార్యక్రమం లో యం ఆర్ పి లు శంకర్, భాస్కర్, శివప్రసాద్ సి ఆర్ పి లు దయానంద్, రమణ అరుంధతి పాల్గొన్నారు..



# ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్ముతున్న " వర్గల్ క్షేత్రాలు "

## శ్రీ విద్యాధరి క్షేత్రంతో 30 ఏళ్లుగా అనుబంధం

## జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ విద్యాధరి అమ్మవారు

## ఘన చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం

## ఎంపీలు ఈటల రాజేందర్, మాధవనేని రఘునందన్ రావు

వర్గల్ క్షేత్రాలు ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్ముతున్నట్లు ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ టేకులపల్లి రాంరెడ్డి కృషి, సహకారంతో పూర్వవైభవం సంతరించుకోవడం హర్షదాయకమని అన్నారు. ఎంతో మహత్యం కలిగిన పుణ్యక్షేత్రాలకు వర్గల్ జ్ఞానవంతులుగా తీర్చిదిద్ది చక్కటి విద్యను ప్రసాదిస్తున్న శ్రీ విద్యాధరి ఆలయం అనతికాలంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిందని చెప్పారు. లక్షలాదిమంది





వేణుగోపాలస్వామి ఆలయం, శ్రీ విద్యాధరి క్షేత్రాలను ఎంపీ రఘునందన్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో కలిసి దర్శించుకోవడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన శ్రీ వేణుగోపాల స్వామి క్షేత్ర బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని స్పష్టం చేశారు. అయితే 800 ఏండ్ల ఘన చరిత్ర కలిగిన ఈ ఆలయం చారిత్రాత్మక చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. భక్తులు, దాత కొలువుదీరిందని చెప్పారు. అలాగే వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంతో 30 ఏళ్లుగా తనకు ఎంతో అనుబంధం ఉందని, శంభుగిరి కొండలపై కొలువుదీరిన శ్రీ విద్యాధరి అమ్మవారు లక్షలాదిమంది భక్తుల కొంగుబంగారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. బాసర పుణ్యక్షేత్రం తరహాలో రూపుదిద్దుకుంటున్న ఈ క్షేత్రం లక్షలాది మంది చిన్నారులకు జ్ఞానాన్ని ప్రసాదిస్తూ, అక్షరాలు నేర్పిస్తూ గొప్పగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా చిన్నారులకు ఓనమాలు నేర్పిస్తూ భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న ఈ ఆలయం తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ కోవెలగా నిలుస్తుండడంలో బ్రహ్మశ్రీ, చంద్రశేఖర శర్మ సిద్ధాంతి కృషి వెలకట్టలేనిదని వివరించారు. కాగా మొదటగా ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలకడంతో పాటు శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గరుడ ఆంజనేయ ప్రాణప్రతిష్ట మహోత్సవశీ విజయవంతం చేయాలి.

- తెలంగాణలోనే అతిపెద్ద గరుడ ఆంజనేయ స్వామి విగ్రహం
- ఆలయ ధర్మకర్త బెజగం నర్మద- -రవీంద్ర ప్రసాద్

నంగునూరు (ప్రజా జ్యోతి ) తెలంగాణలోనే మొట్టమొదటి అతి పెద్దదైన 74 అడుగుల గరుడ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవంకు ప్రతి ఒక్కరూ హాజరై స్వామి వారి కృపకు ప్రాత్రులు కాగలరని చింతగుట్ట ఆలయ ధర్మ కర్త బెజుగాం నర్మదా - రవీంద్ర ప్రసాద్ కోరారు ఈ మేరకు ఈ నెల 20, 21,22వ తేదీలలో సిద్దిపేట జిల్లా లోని తిమ్మాయి పల్లి,కోనాయిపల్లి, బందరం గ్రామాల శివారులోని 74 అడుగుల గరుడ ఆంజనేయ విగ్రహా ప్రతిష్టాపన




మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్తలు బెజగాం భాగ్యమ్మ-వీర మల్లయ్య, నర్మద-రవీంద్ర ప్రసాద్ లు వెల్లడించారు. ఈ మేరకు 20వ తేదీ మంగళవారం రోజున గణపతి పూజ, గ్రామ ప్రదక్షిణ, పుణ్యవచనం, ధ్వజరోహనం నంది ముఖం, యాగశాల ప్రవేశ, కాలధవానం,



అగ్ని ప్రతిష్టా సమస్త మండల స్థాపన, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారని, బుధవారం రోజున గణపతి, పూజా స్థాపిత దేవత, షోడో ఉపచార పూజ, ధాన్యాధ వాసం, ఆవాహిత దేవత హవనం, హారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు, గురువారం రోజున స్థాపిత దేవత పూజనం హవనం, గరుతన్యాస పూర్వక యంత్ర ప్రతిష్టా విగ్రహా ప్రతిష్టా, బలి, పూర్ణహుతి, మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి చెందిందని ప్రతి ఆలయంకు క్షేత్రపాలకుడు ఉన్నట్లు గానే ఇట్టి ఆలయానికి 18 అడుగుల నాగు పాము నాగదేవత క్షేత్ర పాలకురాలిగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఆలయం నిర్మాణంకు సహకరించిన ప్రతి ఒక్క దాతలకు కృతజ్ఞతలు తెలిపారు

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు సుందరయ్య

**- సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుక**



**తాండూర్ మే 19 ప్రజా జ్యోతి :** తెలంగాణ సాయుద పోరాట యోదుడుపుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకను సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యుడు కే శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. సోమవారం రోజుసుంద రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతం త్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప పోరాట యోధుడని చెప్పారు. సుమారు 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన ఆదర్శంగా నిలిచారన్నారు. పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. చట్టబద్ధ పదవులను అనుభవిం చినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. అగ్రకు లంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళితులను ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన మహోన్నత నేత అని కొనియాడారు. దున్నేవా డిదే భూమి అని నినదించిన పేద బడుగు బలహీన ప్రజల ఆశాజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యు బుగ్గప్ప, కెవిపిఎస్ కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, ఎమ్ హెచ్ పి ఎస్ పట్టణ అధ్యక్షులు సాదిక్, సిపిఎం నాయకులుబాలస్వామి,రాజు,సురేష్, సంజు, తదితరులు పాల్గొన్నారు.

## మండలాల వారీగా తాలూకా స్థాయిలో మధ్యాహ్న భోజన వంట పాత్రల పంపిణీ



**పరిగి, మే 19 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, కుల్కచర్ల, పుదూరు, చౌడపూర్ మండలాల పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట పాత్రలు మండల విద్యా వనరుల కేంద్రానికి వచ్చాయని మండల విద్యాధికారి ఏం గోపాల్ ప్రకటనలో తెలిపారు. ఈ మధ్యాహ్న భోజన వంట పాత్రలు తాలూకా స్థాయిలో పరిగి నియోజకవర్గం లోని పరిగి మండలం మండల విద్యా వనరుల కేంద్రం నుండి ఇవ్వడం జరుగుతుందని, ఆయా మండలాలకు పాఠశాలల వారిగా పంపిణీ చేస్తున్నామని మండల విద్యాధికారి ఏం గోపాల్ తెలిపారు.

## పొలానికి విద్యుత్తు తీగల కంచె వేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి

**తాండూర్ సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కెవిపిఎస్**





**తాండూర్ మే 19 ప్రజా జ్యోతి :** అక్రమంగా పంట పొలానికి (విద్యుత్ కంచె) ఏర్పాటు చేసిన కుర్వ కిష్టప్ప, బసంతు, బాలరాజ్, మహేష్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కుకేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూతాండూరు మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన పిట్ల యశోద కు చెందిన ఎడ్లు ఈనెల 12న ఎడ్లు ఓ బీడు భూములలో మేత మేయడానికి వెళ్ళగా పక్కనే ఉన్న కురువ కిష్టప్ప,బసంతు, బాల్ రాజ్,మహేష్ లకు చెందిన పొలానికి అక్రమంగా విద్యుత్ తీగలతో కంచ వేసి అట్టి తీగకు విద్యుత్ సరఫరా ఇవ్వడంతోనే మేత కోసం వెళ్లిన తన ఎద్దు మృతి చెందిందని గుర్తు చేశారు. ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా విద్యుత్ శాఖ అధికారుల సలహా తీసుకొనిదే పొలానికి వేసిన తీగలకు విద్యుత్ సరఫరా ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు బుగ్గప్ప, బాధితురాలు పిట్ల యశోద, అబ్బులప్ప, బూరుగుపల్లి మొగలప్ప, పిట్ల బాలప్ప, బోయిని శ్రీనివాస్,కోటపల్లి మొగలప్ప,కురువ శ్రీనివాస్, పిట్ల నర్సింలు,తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 19 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండం శ్రీనివాస్ కు రూ.44,000/-, యండి. ముజీబ్ కు రూ.38,500/-, రైక శేఖర్ గౌడ్‌కు రూ.60,000/-ల చెక్కులు అందజేశారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు..రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా గారి ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ శ్రీ శ్రీ మధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ మే 19 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డ లో శ్రీ శ్రీ శ్రీ మధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ బి. కృష్ణమ చారీ, అధ్యక్షులు కె.శేఖర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు జోగిని రాజు,ఆలయ జనరల్ సెక్రటరీ కే. సంతోష్ చారీ,జె. యాదగిరి చారీ,కె. జయగోపాల్ చారీ, జె. శ్రీనివాస్ చారీ,బి. శ్రీనివాస్ చారీ, బి. బాల్ చారీ, బ్రాహ్మయ్య, జె.విష్ణు చారీ, నార్లకాంటి ప్రతాప్, నార్లకాంటి దుర్గయ్య, చిత్తారి, చక్రి, అరవింద్,ఎశ్వంత్, సతీష్, అంజయ్య, వీరేశం, శివ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన తహశీల్దార్‌కి ఘనంగా సన్మానించిన ఉపతహశీల్దార్, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది, విలేకర్స్







**బషీరాబాద్ మే 19 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల తహశీల్దార్ వై వెంకటేష్ సంగారెడ్డికి జిల్లాకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంలో సోమవారం రోజు తాసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ మొల్ల రుక్సానా బేగం, ఆర్ ఐ నాగార్జున రెడ్డి, జూనియర్ అసిస్టెంట్, రికార్డర్ అసిస్టెంట్స్, రెవెన్యూ సిబ్బంది, విలేకర్స్, పలువురు రాజ కీయ నాయకులు శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంలో తాసిల్దార్ వై వెంకటేష్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలం తాసిల్దార్గా వచ్చి 16 నెలలపాటు ఇక్కడ విధులు నిర్వహించాను చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముం దుగా మనం చేసే పని ఒక ప్రొసీజర్ ప్రకారంగా ఒక సెక్షన్ ప్రకా రంగా రికార్డ్స్ ఉండాలి వచ్చిన వారికి మన పరిధిలో ఉన్నంతవరకు మనం పనులు చేయాలి, కానీ పరిస్థితి ఉంటే వారికి సలహాలు సూచనలు ఇవ్వాలి, మనం మంచిగా పని చేస్తేపై అధికారులకు తెలు స్తుంది ప్రజల లోపల నమ్మకం కలుగుతుంది వృత్తిపరంగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని సూచించారు.నాతోటి ఉద్యోగ సిబ్బంది చక్కగా విధులు నిర్వహించారు. కొన్ని గ్రామాలలో భూ సమస్యలు ఉన్నాయి వాటిని భూభారత్ చట్టం ద్వారా పరిష్కరించ వచ్చని అనుకున్నాను కానీ అంతలో ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది కొన్ని గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని అనుకున్న బదిలీలు ఎవరికైనా సార్వసాధారణమే అని అన్నారు. విధి నిర్వహణలో నాతోటి పని చేసిన వారిని నేను మర్చిపోలేను ఇక్కడ ప్రజలు రాజకీయ నాయకులు విలేకర్స్ చాలా మంచివారు అని అన్నారు. ఎక్కడ విధులు నిర్వహించిన బషీరాబాద్ మండల నాతోటి పనిచేసిన రెవెన్యూ సిబ్బందిని ఇక్కడ రాజకీయ నాయకులను ప్రజలను నేనెప్పుడూ మరువలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రికార్డ్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్, అరుణ్ కుమార్, అంజిలప్ప, బిచ్చప్ప గోవింద్, నర్సమ్మ, నవీన్, హనుమంతు, మునియప్ప,రాజు, కృష్ణ, అనంతయ్య, సిద్ధప్ప, శామప్ప, విలేకర్స్ , నర్సింలు, రామ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, నర్సింలు, హరి, శ్రీనివాస్, రాందాస్, గోపాల్ ,పలువురు రాజకీయ నాయకులు, రంగారెడ్డి, మునీందర్ రెడ్డి, పవన్ ఠాకూర్, శైలు గౌడ్, మాణిక్ రావు,హోటల్ రాజు, బిచ్చిరెడ్డి, శ్రీహరి, రాము నాయక్, దన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏండ్లు గడిచిన బైపాస్ రోడ్డు బాధితులకు నష్ట పరిహారం ఇవ్వరా

**- తాండూర్ సబ్ కలెక్టర్‌ను కలిసిన రైతులు**

**- నష్టపరియం చెల్లించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం**





**తాండూర్ మే 19 ప్రజా జ్యోతి :** ఏండ్లు గడిచిన కూడ తాండూర్ బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు ఎందుకు నిలిచిపోయాయంటూ సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం రోజు బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్లాట్లు, వ్యవసాయ భూములు కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలనితాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు భూములు ప్లాట్లు కోల్పోయిన రైతులతో పాటు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూర్ పట్టణంలో రోజురోజుకు పెరిగి పోతున్న ట్రాఫిక్ సమస్యలను అరికట్టడం కోసమే కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను వెచ్చించి బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని దశాబ్దాల క్రితం చేసిన ప్రణాళికను అధికారుల నిర్లక్ష్యంతో పక్కన పెట్టారని విమర్శించారు. ప్లాట్లు, భూములు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల బాగుకోసం అంటూ ప్రజా పాలన అందిస్తా మంటూ చెబుతున్నా పాలకులు ఈ సమస్యను పరిష్కరించలేరా అంటూ గుర్తు చేశారు. తాండూర్‌లో బైపాస్ రోడ్ నిర్మాణం కోసం యాలాల మండలం కోకాట్, తాండూర్ మండలం అంతారం, చెంగోల్, తదితర గ్రామాల ప్రజల నుండి ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే భూములు లాక్కుని కనీసం నష్టపరిహారం కూడా చెల్లించ లేదని విమర్శించారు. వెంటనే నష్టప రిహారం చెల్లించలేక పోతే ప్లాట్లు కోల్పోయిన బాధితులు సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి ఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ సాదిక్, సిపిఎం నాయకుడు బాలస్వామి, సురేష్, బాధితులు రమేష్, శ్రీనివాస్,బాల్ రెడ్డి, వెంకటమ్మ, రాజు,నర్సింలు, వెంకటేష్, అశోక్, అనంతమ్మ, శేఖర్, తదితరులు ఉన్నారు.

## ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ ఉద్యమంలో కళాకారులదె కీలక పాత్ర
- గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు అన్యాయం జరిగింది
- కాంగ్రెస్ మేనిఫెస్టోలో కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు



**కుత్బుల్లాపూర్ మే 19(ప్రజా జ్యోతి) :** గజ్జె కట్టి ఆడిన గతికి లేని వాళ్ళమే-బాగోతాలేసిన బతుకు దెరువు లేనివాళ్ళమే, అంటూ నిరు ద్యోగ కళాకారులు తమ బాధలను పాట రూపంలో వెలిబుచ్చారు, లక్ష్మీ నరసింహా స్వామి ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్టలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళన సభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకా రుల పాత్ర క్రియాశీలకమైనదని తెలంగాణ రాష్ట్ర సిద్ధించిన వారి బతుకులు ఇంకా వెలుగు రాలేదని త్వరలో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని రకాలుగా బీసీలే వెనుకబడి ఉన్నారని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, త్వరలో ముఖ్యమంత్రి గారి అపాయింట్మెంట్ తీసుకొని నిరుద్యోగుల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు, ప్రముఖ సంఘ సేవకులు చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ యూసుఫ్ గూడలో నిర్మించబోయే రికార్డింగ్ స్టూడియోలో నిరుద్యోగ కళాకారులకు ఉచితంగా రికార్డింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నానని, భవిష్యత్తులో సినిమా అవకాశాలు చూపిస్తానని ఆయన అన్నారు, ఏపూరి సోమన్న మాట్లాడుతూ భవిష్యత్తు ఉద్యమంలో తాను అడుగులో అడిగె ఉంటానని హామీ ఇచ్చారు, సభలో ముందుగా రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కళ్ళ ముందు చూపించారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శ్రీనివాస్ గౌడ్ అన్నలను సీఎం అప్పాయింట్మెంట్ ఇచ్చేలా మీరు కృషి చేయాలని వారిని కోరారు, యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి మీసాల గణేష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనుమోజ్ వెంకటేష్, నగరగంటి కిరణ్ యాక్షన్ టీం సభ్యులు గజ్వేల్ ప్రతాప్, జువ్వాడి ప్రవీణ్, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి,సలీం, రమేష్, నర్మదా, రమా, మట్టెడ కవిత, కరుణాకర్, శివశంకర్, హరికృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణలోని 33 జిల్లాలకు సంబంధించినటువంటి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనడం గమనర్హం.

## సుందరయ్య గొప్ప ఆదర్శ నేత, త్యాగశీలి

**- మండల సిపిఎం కార్యదర్శి ఆలంపల్లి నరసింహా - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమళ్ళ అంజయ్య - ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు**

**- ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**



**యాచారం, మే 19 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకల్ని మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడారు. సుందరయ్య గొప్ప ఆదర్శనేత, త్యాగశీలి అని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అన్నారు. సుందరయ్య చిన్ననాటి నుంచే అసమానతలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటాలెన్నో నిర్వహించారని అన్నారు. తెలంగాణలో భూస్వాములు, రజాకార్ల దౌర్జన్యాలు, వెట్టి చాకిరి నిర్మూలనకై, తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిన ఘనత ఆయనది అన్నారు. ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నాయని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదలపై పెను బారాన్ని మోపుతున్నారని అన్నారు. సుందరయ్య ఆశయాల సాధన కోసం భవిష్యత్తులో జరగబోయే ప్రజా పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమించి ప్రభుత్వాల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు తావు నాయక్, నాయకులు బ్రహ్మయ్య, చందు నాయక్, ఎంజె వినోద్, లాజర్, గడ్డం కుమార్, ఏ. జంగయ్య, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికుల పట్ల వివక్ష తగదు-సిఐటియు

**- పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.**

**- మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు దళితులే.**

**- సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్.**



**కుత్బుల్లాపూర్ మే 19 (ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగుల వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కలిసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు అందరూ ఎక్కువమంది దళితులేనని వారి వేతనాలు ప్రభుత్వం పెండింగ్లో పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం వీరి పట్ల వివక్ష చూపటం దారుణమన్నారు. ప్రభుత్వము, అధికారులు దళిత ఉద్యోగుల వేతనాలు పెండింగ్ పెట్టడం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద ఎందుకు రాదు అని ప్రశ్నించారు. ఈ విషయమై కమిషనర్ స్పందిస్తూ మా స్థాయిలో మేము ప్రయత్నం చేస్తున్నామని స్టేట్ ఫైనాన్స్ వద్ద పెండింగ్ ఉన్నదని అది ప్రభుత్వం ఎంత త్వరగా క్లియర్ చేస్తే అంత త్వరగా వస్తుందని వాపోయారు. క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల ఉన్నతాధికారులు ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చిన్నచూపు చూడటం సరికాదన్నారు. సిఐటియుగా కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగుల వేతనాలు పెండింగ్ బాధ్యత ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ఆర్థిక మంత్రి సామాజిక వర్గం కూడా దళిత సామాజిక వర్గమేనని , పారిశుధ్య కార్మికుల కాంట్రాక్టు ఉద్యోగుల కష్టాలను గుర్తించి కార్మికులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర విషయాలకు సంబంధించి కార్మికులకు నెలకు రెండేసి సబ్బులు ఇవ్వాలని కోరడమైనది. అదేవిధంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సబ్బులు, కొబ్బరినూనెను చీపుర్లు పంపిణీ చేస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. మరియు డ్యూటీలో ఉన్న కార్మికులకు ప్రమాదం జరిగినప్పుడు పనికి రాలేనన్ని రోజులు వేతనం కట్టి ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పే స్లిప్పులు మరియు ఐడి కార్డులు వెంటనే ప్రిపేర్ చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సత్యనారాయణ, రాముడు లింగమ్మ అలివేలు లక్ష్మీ మనీ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల టౌన్, మే 19,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల





నుండి వచ్చిన 18 మంది అర్జీ దార్లతో ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,మే 19, (ప్రజాజ్యోతి)

తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితా రానా ని



కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్.శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రం లోని 24,000 ప్రభుత్వ పాఠశాలలలో 21 లక్షల పిల్లలకు ఉదయం వేళలో విద్యార్థులకు పోషక ఆహార పానీయం (రాగి జావ) పంపిణి చేయుటకు ఎం.ఓ.యూ కొరకై వినతి పత్రాన్ని అందజేశారు.ఆయన తో పాటు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ బాధ్యులు ఊటూరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజులు జైలు శిక్ష

జగిత్యాల,మే 19, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి ఎస్.ఐ సతీష్ తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో ఆళ్ళ రవీందర్ 45వయసు,వెలుగుమట్ల గ్రామానికి వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి 4 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది గొల్లపల్లి ఎస్.ఐ సతీష్ మాట్లాడుతూ.మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు.

# మే 24 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),

మే -19: మే 24 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాల్లోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్ పథకంలో భాగంగా ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజనంతో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు గాను విద్యార్థికి 42 వేల చొప్పున, నాన్ - రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్ తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు గాను ప్రతీ విద్యార్థికి 28 వేల చొప్పున చెల్లించబడుతుందనీ తెలిపారు.దరఖాస్తు ఫారముల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము పెద్దపల్లి యందు సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను మే 24 లోగా కార్యాలయములో అందించాలని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# రోడ్డుపై వాహనాలు ప్రయాణికులకు అవస్థలు

కోనరావుపేట:మే. 19(ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ముందు రోడ్డుపై వాహనాలు నిలపడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. నిత్యం బ్యాంక్ అవసరాల నిమిత్తం ఖాతాదారులు బ్యాంక్‌కు రాగా తమ ద్విచక్ర వాహనాలను రోడ్డుపై ఇష్టారీతిన నిలుపుతున్నారు. దీంతో మండలంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలకు వెళ్లేందుకు ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. బ్యాంక్‌కు పార్కింగ్ స్థలం లేక రోడ్డుపై వాహనాలు



నిలపడంతో బ్యాంక్ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు చొరవ చూపి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -19:

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.
సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి అర్జీలను స్వీకరించారు.

కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఈ. ప్రతాప్ గ్రామ శివారు సర్వే నెంబర్ 48 లో గల 27



గుంటల భూమి మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీఓ మంథని కు రాస్తూ సమస్య పరిష్కారానికి విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం బండారి కుంటకు చెందిన ఏ. శ్రీధర్ 34వ వార్డులో ఉన్న తన భూమిని అంజయ్య అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకుని సెట్ బ్యాంక్ లేకుండా నిర్మాణం చేశారని, దీనిపై విచారించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రద్దుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన కొదురుపాక రైతులు చెరువు కట్ట నుంచి పొలాలకు వెళ్లే రోడ్డుకు బండలు అడ్డు వేసి రాకపోకలు నిలిపి వేస్తున్నారని వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన షహీదా బేగం తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని పదవ తరగతి వరకు చదివానని తనకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ రాష్ట్ర అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి హుజురాబాద్ ఏసీపీకి పిర్యాదు

## ఎస్సై భార్గవ్ అరాచకం పై విచారణ జరిపించాలి -తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్

ప్రజా జ్యోతి సైదాపూర్ మే 19

ఈ రోజు హుజురాబాద్ ఏ సి పి శ్రీనివాస్ జి గారిని వివిధ




దళిత ప్రతినిధులు మహేందర్ పై దాడి గురించి పూర్తిగా వివరాలు వివరిస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది అనంతరం తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అడ్రసిటీ రాష్ట్ర ఇంచార్జ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఎంత పటిష్టంగా పనిచేస్తున్న ఇలాంటి పోలీస్ అధికారుల లోపం చాలా స్పష్టంగా కనబడుతుంది. ప్రజలకు పోలీసులు అంటే గౌరవం ఉండాలి కానీ పోలీసులంటే భయం ఉండకూడదని అందుకే ఈ ప్రభుత్వాలు ఫ్రెండ్లీ పోలీస్ పెట్టాయని దాన్ని మరచి ఒక నియంతలాగా ప్రవర్తిస్తూ చట్టాన్ని ఉల్లంఘించి రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించి ఒక సైకోలా ప్రవర్తించిన ఎస్సై భార్గవ్, కానిస్టేబుల్,ఆకాశ రెడ్డి రవికుమార్ పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం స్వతంత్రం వచ్చి సంవత్సరాలు గడిచిన కూడా దళితులకు ఇంకా స్వేచ్ఛ లేకపోవడం చాలా బాధాకరం దళితులు ఆత్మగౌరవంతో బ్రతకాలంటే ఇలాంటి నీచుల చేతుల్లో దెబ్బలు పడవలసిందేనా అని అడుగుతున్నాము దళితులను రక్షించవలసిన పోలీసులే భక్షకులుగా మారి విపరీతంగా కొడితే రెండు చెవుల కర్ణబేరులు పగలడం జరిగింది మహేందర్ ప్రాణానికి ఏమన్నా అయితే ఎవరు బాధ్యులు తన కుటుంబాన్ని ఎవరు పోషిస్తారు అని ఈ సందర్భంగా నిలదీస్తున్నాము సిపి గారు వెంటనే చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితుడు బత్తుల మహేందర్ కు న్యాయం జరిపించాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి మారపల్లి శ్రీనివాస్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల సాగర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ తదితరులు పాల్గొన్నారు

# అపన్నహస్తం కోసం ఎదురుచూపు

## రెండు కిడ్నీలు చెడిపోయి దీనస్థితిలో పేద మహిళ

## చికిత్స కోసం రూ.15లక్షలు అత్యవసరం

## సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకోలు

కోనరావుపేట:మే. 19.(ప్రజా జ్యోతి)

నిరుపేద కుటుంబానికి చెందిన ఓ మహిళ రెండు కిడ్నీలు చెడిపోయి దిక్కుతోచని స్థితిలో పడింది. చికిత్స చేయించుకోనేందుకు చేతిలో చిల్లిగవ్వ లేక కంటతడి పెడుతుంది. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని వేడుకుంటుంది. బాధితురాలి వివరాలు ఇలా ఉన్నాయి. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన ఊరడి పద్మ (38) అనే మహిళ గత కొన్ని సంవత్సరాల నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. ఆరోగ్యం బాగులేని ప్రతిసారి వేములవాడ, కరీంనగర్ దవాఖనలకు వెళ్లి చికిత్స చేయించుకున్న ఆరోగ్యం కుదుటపడలేదు. ఇటీవల ఓ ప్రైవేటు దవాఖనలో చికిత్స కోసం వెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షలు చేసి కిడ్నీలు చెడిపోయాయని నిర్ధారించారు. వెంటనే మెరగైన వైద్యం కోసం హైదరబాద్ వెళ్లాలని సూచించారు. కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖనకు తరలించారు. పరీక్షించిన వైద్యులు రెండు కిడ్నీలు చెడిపోయాయని కనీసం ఒక కిడ్నీ మార్పిడి చేయాలని లేదంటే ప్రాణానికే ప్రమాదమని తెల్చిచెప్పారు. వైద్యం చేయడానికి సుమారు రూ. 15లక్షలు అత్యవసరమని చెప్పడంతో చేతిలో డబ్బులు లేక వైద్యం చేయించుకోలేని దీనస్థితిలో ఉండిపోయింది. దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సాయం అందించి పద్మకు ప్రాణబిక్ష పెట్టాలని భర్త గంగరాజు, పిల్లలు పూజిత, రేఖ, జశ్వంత్ వేడుకుంటున్నారు.


సాయం కోసం సంప్రదించాల్సిన వివరాలు:
బ్యాంక్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా



బ్రాంచ్: వేములవాడ
ఖాతాదారు పేరు: ఊరడి పద్మ
బ్యాంక్ ఖాతా నెంబర్: 75660100000538
ఐఎఫ్‌సీకోడ్: %దీూ=దీ0ఎజీఎజువీఖ
%ఫోన్, గూగుల్ ఫే నెంబర్: 9032496414 (కంటె లక్ష్మి)

# మే 20న ఎలిగేడు లో రెవెన్యూ, ఐటీ శాఖ మంత్రుల పర్యటన





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -19: నేడు ఎలిగేడు మండలంలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి మధ్యాహ్నం 12.15 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ వద్దకు రెవెన్యూ శాఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఎలిగేడు మండలంలోని ముప్పిరి తోట గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా మంత్రులు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. మే 20న మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు అవగాహన కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మంత్రులు ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో భోజనం చేసి మధ్యాహ్నం 3 గంటల 15 నిమిషాలకు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బయలు దేరుతారని, మంత్రుల పర్యటనకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

కొనరావుపేట:మే. 19(ప్రజా జ్యోతి)

కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలు కోనరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు సీపీఐ(ఎం) నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సభ్యురాలు జవ్వాజి విమల మాట్లాడుతూ.పుచ్చలపల్లి సుందర రెడ్డి అనే పేరు మార్చుకుని సుందరయ్యగా పేద ప్రజల కోసం భూమి కోసం, భుక్తి కోసం, నిరంతరం పోరాటం చేశారని అన్నారు. అసెంబ్లీకి సైతం సైకిల్ పై వెళ్లి నిరాడంబర జీవితాన్ని గడిపారని కొనియాడారు. కమ్యూనిస్టు నేతగా అనేక పోరాటాలు చేసి పేద ప్రజల కోసం కష్టజీవుల కోసం ప్రభుత్వాలపై పోరాడి ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నేటి రాజకీయాలు కులం, మతం పేరుతో యువతను తప్పుదోవ పట్టించే విధంగా మారటం బాధాకరమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) కమిటీ సభ్యులు పోచం రాజయ్య పూజ లచ్చయ్య, నాయకంటి పోచవ్వ, గౌరీ గంగవ్వ, పూజం అవని, పూజం లలిత, అఖిల, కమ్మరి భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులను అరెస్టు చేయాలని ఎస్ఐ కి ఫిర్యాదు

కోనరావుపేట: మే. 19(ప్రజా జ్యోతి)





నిన్నటి రోజున మండల కేంద్రంలో నీ అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ యూత్ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని భారతీయ జనతా పార్టీ కొనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాలాకర్ బాలాజీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ వీరిపై చట్టపరమైన చర్య తీసుకుని కేసు నమోదు చేయాలని ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు ఇందులో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం బూత్ అధ్యక్షులు దుర్ల శంకర్ యశోద రాజు దడిగ గంగయ్య మోత్కు మోహన్ రామ్ రెడ్డి నోముల భాస్కర్ రెడ్డి పాలకుర్తి శ్రీనివాస్ జలంధర్ లంబ వేణు ఉన్నారు

# రోడ్లపై ధాన్యం వడ్లు ఎండబెట్టిన రైతులకు నోటీసు అందవేత

జమ్మికుంట, మే19( ప్రజాజ్యోతి ):

వీణవంక మండలంలోని వాల్బపూర్, నర్సింగపూర్ గ్రామాల్లో ప్రధాన రహదారులపై ధాన్యం, వడ్లు ఎండబోయడంతో ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపుతప్పి ముగ్గురికి గాయాలవడంతో పోలీస్ స్టేషన్ లో ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు గ్రామాలను సందర్శించి సంఘటన చోటు చేసుకున్న ప్రాంతాల్లో రైతులకు



కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజా రవాణాకు అడ్డంగా మారుతున్న రహదారులపై ధాన్యాన్ని ఎండబెట్టడం నిషిద్ధమని స్పష్టం చేస్తూ, 24 గంటల్లోపు తీసివేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇచ్చారు.గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులను కూడా ఈ విషయంపై సమాచారం ఇచ్చి, గ్రామాల్లో మైక్ ద్వారా రైతులకు సమాచారం అందించాలని తెలిపారు.

## ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

పెనుబల్లి, మే 19, (ప్రజాజ్యోతి): అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. వీఎం బంజర్ రింగ్ సెంటర్లో సుందరయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి రిటైర్డ్ జడ్జి దేవ మందిరం



పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ సుందరయ్య తన శ్వాస ఉన్నంతవరకు పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారన్నారు. భూస్వామి కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారన్నారు. సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు పెద్ద స్వామి, తాపీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బుడ్డయ్య, తడికమళ్ళ చిరంజీవి, కండి సత్యం, తాంద్రరాజేశ్వరరావు, చిట్టి మోదుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి

### వ్యక్తి,ద్విచక్ర వాహనం కాలి బూడిద

సత్తుపల్లి మే19(ప్రజా జ్యోతి): విద్యుత్ షాక్ కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధి లోని కొత్తూరు గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు



ప్రకారం అదే గ్రామానికి పైడిమర్ల పెద్ద మురళి రెడ్డి(59) పంట పొలాలు నుండి వస్తుండగా,నిన్న కురిసిన వర్షానికి,గాలి దుమ్ముకు, 11కెవి విద్యుత్ తీగలు తెగిపడినాయి. గమనించని వ్యక్తి చుడకుండా వెళ్ళటం తో షాక్ కొట్టి అక్కడికక్కడే కాలి బూడిద అయినారు. విషయం తెలుసుకున్న పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. తన ద్విచక్ర వాహనం కూడా కాలిపోయింది. మృతుడికి భార్య సత్యవతి,ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జాతి


స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, పదరఖాస్తుదారుతో మాట్లాడారు. వారు ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్యను ఎదుర్కొంటున్నారో తెలుసుకుని సంబంధిత విభాగాలకు ఆ సమస్యలను అప్పగించారు. కమిషనర్ అధికారులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ



ప్రతి దరఖాస్తు వెంటనే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత అంశాలు తక్షణమే పరిష్కరించగలిగినవి అయితే, ఇప్పుడే పరిష్కారం చూపించాలి. శానిటేషన్‌కు సంబంధించిన అర్జీలు వచ్చినపుడు అవి పరిష్కరించిన తరువాత సమస్య పరిష్కరమైన ఫోటోలు తీసి వాటిని నేరుగా నాకు పంపించాలి," అని స్పష్టంగా ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యేలా చూడాలని, ఈ ప్రజావాణి ప్రజలకు సేవలు అందించడమే ప్రాధాన్యమని కమిషనర్ అన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగేలా లేకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు నేరుగా గుర్తించి, అవి పరిష్కారానికి దారితీసేలా చేయడం ద్వారా ఖమ్మం నగరపాలక సంస్థ పౌరులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

## పిడుగుపాటుకు ఒకరు మృతి

### మరొకరిని ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు





ఇల్లందు, మే 19, ప్రజాజ్యోతి : మండలంలోని రేపల్లెవాడ పంచాయతీ కట్టుగూడెం గ్రామంలో పిడుగుపాటుకు పరిటాల పుల్లయ్య (45) అక్కడికక్కడే మృతిచెందగా, పరిటాల వెంకన్నను ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన ఘటన సోమవారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రేపల్లెవాడ పంచాయతీ కట్టుగూడెం గ్రామంలో పరిటాల పుల్లయ్య, పరిటాల వెంకన్న లకు చెందిన 5 ఎకరాల వ్యవసాయ భూమిలో బావి త్రవ్వించే క్రమంలో ఒక్కసారిగా పిడుగు పడడంతో పరిటాల పుల్లయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు పరిటాల వెంకన్నను చికిత్స నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## అర్జీలు వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు. ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తమ ఇంటి నుండి ఊర్లోకి వెళ్లకుండా అడ్డంగా కంచె కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డివిజనల్ పంచాయతీ అధికారికి రాస్తూ విచారించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరానికి చెందిన సింగాల నాగమణి తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌజింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం బీకే బజార్ కు చెందిన ఏ. శ్రీ లక్ష్మి తనకు ఎవరూ లేరని అనాధగా ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ



దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## పౌరులకు మెరుగైన సేవలు అందించాలి

### మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పని నిర్వహణ సౌకర్యవంతంగా ఉండేందుకు, పౌరులకు మెరుగైన సేవలు





అందించేందుకు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం కార్యాలయంలోని అన్ని విభాగాలను (సెక్షన్లను) ప్రత్యక్షంగా సందర్శించి సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా ప్రతి సెక్షన్‌లో ఎవరు పని చేస్తున్నారు, ఏ గదిలో కూర్చొని విధులు నిర్వహిస్తున్నారు, అధికారుల కూర్చోనడం తగినదిగా ఉందా లేదా అనే అంశాలపై సమగ్రంగా పరిశీలన చేశారు. ప్రజలకు అసౌకర్యంగా మారుతున్న విధానాలను గుర్తించి, తక్షణమే మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని అధికారులతో చర్చించారు. ప్రస్తుతం ఒకే సెక్షన్‌కు చెందిన ఉద్యోగులు వేర్వేరు గదుల్లో, వేర్వేరు ప్రదేశాల్లో కూర్చోవడం వలన ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని, ఒక్క పని కోసం పౌరులు చాలా గదులు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, సంబంధిత సెక్షన్‌కు చెందిన అధికారులందరూ ఒకే గదిలో లేదా ఒకే ప్రాంగణంలో ఉండేలా గదుల కేటాయింపు నిర్ణయించారు. ఈ మేరకు ప్రతి సెక్షన్‌కు ప్రత్యేకంగా గది కేటాయింపు ఆ సెక్షన్‌కు సంబంధించిన ఉద్యోగులంతా అదే గదిలో లేదా పరిసరాల్లో కూర్చోవాలి. ఇప్పటికే వేరే గదుల్లో కూర్చొన్న ఉద్యోగులు తక్షణమే కమిషనర్ కేటాయించిన గదులలోకి వెళ్లాలి. పౌర సేవలలో జాప్యం లేకుండా, అవసరమైన సమాచారం కోసం ప్రజలు ఒకే చోటికి వెళ్లగలిగేలా ఏర్పాట్లు చేయాలి. కమిషనర్ స్పష్టం చేసినట్టు, పౌరుల సౌలభ్యం ముఖ్యమైనది. విభాగాల మధ్య సమన్వయం మెరుగవ్వాలని, ఉద్యోగులందరూ తమ తమ బాధ్యతలు ఒకే ప్రాంగణంలో నిర్వహించటం వల్ల పౌరులకు వేగంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల, ఈ ఆదేశాల మేరకు అన్ని సెక్షన్లలో ఉన్న సంబంధిత అధికారులు తక్షణమే గదులు మార్చుకొని, విధులు నిర్వహించాల్సిందిగా కమిషనర్ స్పష్టమైన సూచనలు చేశారు.

## ఎరువుల దుకాణంలో షార్ట్ సర్క్యూట్

### -ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు దగ్ధం
### -రూ. 2 కోట్లకు పైగా నష్టం

ఇల్లందు, మే 19, ప్రజాజ్యోతి : పట్టణంలోని శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ప్రైజెస్ దుకాణంలో ఆదివారం







అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగింది. వెంటనే గమనించిన యజమాని ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. యజమాని పొద్దుటూరు నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ప్రైజెస్ లోని ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు పూర్తిగా దగ్ధమయ్యాయన్నారు. దగ్ధమైన ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల ధరలు సుమారుగా రూ. 2 కోట్లకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. ఫైర్ అధికారులు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ ఆర్ఐ, పోలీస్ అధికారులు ఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు. కాగా శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ప్రైజెస్ లో షార్ట్ సర్క్యూట్ జరిగిన విషయం తెలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం వెళ్లి షార్ట్ సర్క్యూట్ గల కారణాలు, జరిగిన నష్టం గురించి యజమాని పొద్దుటూరు నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సుందరయ్య జీవితం ఆదర్శవంతమైనది

### సుందరయ్య స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేద్దాం

భద్రాచలం టౌన్, మే 19, ప్రజాజ్యోతి : రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలలో సుందరయ్య జీవితం ఆదర్శవంతమైందని ఆయన స్ఫూర్తితో పార్టీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి. నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు లు అన్నారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సుందరయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాదెళ్ల లీలావతి లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ భూస్వాముల కుటుంబంలో జన్మించిన సుందరయ్య అణగారిన వర్గాల కోసం పరితపించారని అన్నారు. ప్రజా ప్రతినిధిగా పార్లమెంటులోనూ, శాసనసభలోనూ ప్రజా సమస్యలపై సమగ్రమైన విశ్లేషణతో ప్రసంగించే వారిని అన్నారు. సుందరయ్య నిజాయితీగా, నీరాడంబరంగా జీవించారని అన్నారు. సుందరయ్య చిన్ననాటి నుండే సామాజికంగా జరుగుతున్న వివక్షతను నిలదీశాడని అందుకోసమే తన పేరు చివరలో రెడ్డి అనే పదాన్ని తొలగించుకొని ముందుకు సాగారని అన్నారు. దేశంలో మొదటిసారిగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి కూలి దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు సాగించారని అన్నారు.

ఆయన నిరంతర విద్యార్థిగా అనేక అంశాలపై అధ్యయనం చేసేవారని గుర్తు చేశారు. సుందరయ్య స్ఫూర్తితో భద్రాచలం పట్టణంలో నిర్మాణాత్మకమైన పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, ఉస్తేల జ్యోతి, అజయ్ కుమార్, కొలగాని రమేష్, ధనకొండ రాఘవయ్య, డి కనక శ్రీ, ప్రజానాట్యమండలి నాయకులు దేగల మాధవరావు, శాఖ కార్యదర్శులు సీత, గోవర్ధన ఝాన్సీ, సీనియర్ నాయకులు ముత్తయ్య మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు .





## విద్యుత్ సమస్యలపై పరిష్కారం

### జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రతి సోమవారం " విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి స్పష్టం చేశారు . విద్యుత్ వినియోగదారులందరికి మరింత చేరువై వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా "విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమం చేపట్టామని వినియోగదారుల ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు . 2024 జూన్ 17 న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు . ఇప్పటి వరకు " విద్యుత్ ప్రజావాణి" లో 201 ఫిర్యాదులు రాగా, 195 పరిష్కరించామని తెలిపారు . వినియోగదారుల విద్యుత్ సమస్యలు ప్రధానంగా విద్యుత్ బిల్లుల సమస్యలు , మీటర్ల సమస్యలు , విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు , క్యాటగిరి మార్పు , పేరు మార్పు ప్రమాద భరింతగా ఉన్న స్థంబాలు





తదితర విద్యుత్ ఫిర్యాదుల సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరించడానికి దోహద పడుతుందని తెలిపారు . అలాగే వారితో సత్ సంబంధాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు . సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో , సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు . డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో "ప్రతి సోమవారం "ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు సర్కిల్ ఆఫీస్ లో అదే రోజు సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు . విద్యుత్ ప్రజా వాణి కార్యక్రమన్ని పటిష్ట పరిచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి విద్యుత్ వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ."విద్యుత్ ప్రజావాణి" వినియోగదారులకు మరింత చేరువలో అయ్యి వారితో మమేకమై ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని వివరించారు .

## నగర దృశ్యాన్ని ఆకర్షణయంగా తీర్చిదిద్దాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నగరపాలక సంస్థ, ఖమ్మం సిటీ బ్యూటిఫికేషన్ (నగర సౌందర్య పరచే) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని రహదారుల మధ్య ఉన్న డివైడర్లలో వివిధ రకాల సుందరమైన పూల మొక్కలను నాటించడం జరిగింది .





దీనివల్ల నగరానికి ఒక కొత్త రూపు దిద్దుకుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు, ప్రజల్లో గ్రీన్ జీవన విధానంపై అవగాహన పెరుగుతోంది. ప్రతిరోజూ ఈ మొక్కలకు వీడింగ్ (కంచెను తొలగించడం) మరియు వాటరింగ్ (నీరందించడం) వంటి నిత్య నిర్వహణ చర్యలు చేపడుతున్నారు. వాటిని రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ, మొక్కల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. పర్యావరణం అనుకూలంగా ఉండేలా మరియు నగర దృశ్యాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ కృషి ద్వారా ఖమ్మం నగరాన్ని పచ్చదనంతో మెరిపించాలనే లక్ష్యంతో, నగరపాలక సంస్థ నిరంతరం శ్రమిస్తోంది.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

### జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి

కొత్తగూడెం, మే 19, ప్రజా జ్యోతి : క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలుగా నిలుస్తాయని క్రీడల పట్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని, జిల్లా క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామరెడ్డి అన్నారు . సోమవారం వేసవిలో ఇస్తున్న కరాటే శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిక్షణ శిబిరంలో నేర్చుకుంటున్న పిల్లలతో పరంధామయ్య ముచ్చటించడం జరిగింది. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రీడల్లో వాటి ప్రాముఖ్యతను పిల్లలకు వివరిస్తూ టైక్వాండో వలన కలిగే లాభాలను పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం శారీరక ధృడత్వంతో పాటు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించుటకు క్రీడలు దోహదపడుతాయి అని అన్నారు. సమ్మర్ టైక్వాండో కోచింగ్ క్యాంప్ లక్ష్మీదేవి పల్లి అశోక్ నగర్ లో నిర్వహిస్తున్న కోచ్ ఇంచార్జ్ టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఇనిగాల మొగిలిని అభినందించారు.



## ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 19 (ప్రజా జ్యోతి): ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు,



అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నెకంటి మాణిక్యమ్మ జ్ఞాపకార్థం

### బీద ప్రజలకు అన్నదానం

### సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు

కొత్తగూడెం, మే19, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని బస్ స్టాండ్ ప్రాంగణంలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో సోమవారం





బీదలకు బిర్యానీ పొట్లాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం సత్యం స్వచ్ఛంద సంస్థ ద్వారా పొన్నెకంటి మాణిక్యమ్మ 3వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం బీదలకు, భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. బీదలకు ఒక పూట భోజనం పెట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు పొన్నెకంటి వర్షిత, ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సమత, కోశాధికారి పొన్నెకంటి జయకుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవిగౌడ్, జెపి సైమన్, కొత్తగూడెం క్లబ్ జిమ్ కోచ్ రాము, హేమకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన తొర్లికొండ గ్రామ క్రీడాకారులు

ప్రజాజ్యోతి న్యూస్, నిజామాబాదు ఆర్ సి: గత నెల 18న జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ ఆర్మూర్ క్రీడ మైదానంలో జరిగిన జూనియర్




సాఫ్ట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక లో తొర్లికొండ గ్రామ క్రీడాకారులు భానోత్ రాజు, సింగారం నాగసూర్య, కొయ్యల విగ్నేష్ మరియు తాళ్ల సిద్ధార్థ లు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి ఈనెల 19 నుండి 21 వరకు టీజీఆర్ఎస్ తూప్రాన్ పాఠశాల క్రీడామైదానం, మెదక్ జిల్లాలో జరుగుతున్న 11వ రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. రాష్ట్ర పోటీలలో పాల్గొంటున్న తొర్లికొండ గ్రామ క్రీడాకారులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ మరియు తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక రవి కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉత్కం శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బొజ్జ సంజీవ్ గౌడ్, ఈర్ల భూమేష్, కుడాల వినోద్, సాయిరెడ్డి, నల్లా గంగారెడ్డి తదితరులు అభినందించారు.

## మళ్లీ కోవిడ్ కలకలం

ముంబై,మే19(ప్రజాజ్యోతి): కొత్తగా మరోమారు కోవిడ్ విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో తాజాగా కోవిడ్ ఆందోళన కలిగిస్తోంది. తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలుకోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు-పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్..తదితర దేశాల్లో ఇటీ-వల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్లలో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్‌గా అందరికీ పరిచయం. ఇదిలావుంటే క్రికెటలర్ ట్రావిస్ హెడ్ కూడా కోవిడ్ బారిన పడ్డట్లు వార్తలు వస్తున్నాయి.

## విజయవంతంగా ముగిసిన వేసవి ఉచిత శిక్షణా శిబిరం

చర్ల, మే19, ప్రజాజ్యోతి : గత నెల 26 వ తేదీ నుండి రాహుల్ విజ్ఞాన్ కంప్యూటర్స్, క్రికెట్, కుట్టు మిషన్ శిక్షణ వంటి పలు విభాగాలలో ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ల్లాసం తో పాటు నాయకత్వ లక్షణాలు, పోటీతత్వం పెంపొందుతాయని విద్యార్థులకు తెలిపారు. అనంతరం 132 మంది, అలాగే కుట్టు మిషన్ విభాగంలో 30 మంది శిక్షణ తీసుకొని దాదాపు 250 మంది





విద్యాలయంలో నిర్వహించుచున్న వేసవి సెలవుల ఉచిత శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కళాభవన్ లో ముగింపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చర్ల ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు వేసవి సెలవులలో శిక్షణా శిబిరం ఏర్పాటు చేసి ఇవ్వడం ఈ ప్రాంత విద్యార్థుల అదృష్టమని, శిక్షణా శిబిరం ఖర్చు తో కూడుకున్నది అయినప్పటికీ ఉచితంగా ఏర్పాటు చేయడం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం యాజమాన్యం నిజంగా ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా రాహుల్ విజ్ఞాన్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.ఎన్ కుమార్, ప్రతిభ లకు అభినందనలు తెపారు. ఈ శిక్షణా శిబిరంలో నేర్చుకున్న పలు అంశాలు ఉపయోగించుకుని తరచూ సాధన చేయాలని, ఆటలు ఆడటం వలన మానసిక ఉ వేసవి సెలవుల ఉచిత శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ జూనియర్, సీనియర్ విజేత లకు ట్రోఫిని బహుకరించి, శిక్షణ పొందిన సర్టిఫికెట్ లను విద్యార్థుల కు అందజేశారు. రాహుల్ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వర్మరాజు మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల ఉచిత శిక్షణా శిబిరంలో క్రికెట్ విభాగంలో 84 మంది విద్యార్థులు ప్రాథమిక అంశాలలో శిక్షణ పొందగా, కంప్యూటర్ విభాగం ఎమ్ ఎస్ ఆఫీస్ లో విద్యార్థులు ఈ శిక్షణా శిబిరంను వినియోగించుకున్నారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని, ఈ ఉత్సహంతో ముందు మరెన్నో కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఎం.వి. ఎల్ . నరసింహారావు, భారతి, బి.క్రాంతి కుమార్, ఎస్.కె ఉస్మాన్, ఎ. బోసు బాబు, కె. ప్రదీప్, డి.రాజా, డి.లావణ్య స్థానిక క్రీడా కారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి



మొదటిపేజీ తరువాయి..

నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు



గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు. భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు.

అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ-సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు.

నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టు-కు కట్టేసి కొట్టారని.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.

## డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి

హైదరాబాద్,మే19(ప్రజాజ్యోతి): ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట దంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సె-టైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటు-న్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటు-న్న పెట్టు-బడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెళ్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

## ఆశ్రయమివ్వడానికి భారత్ ధర్మసత్రం కాదు

మొదటిపేజీ తరువాయి..

అనుమానంతో 2015లో పిటిషనర్‌ను అరెస్టు చేశారు. తనను శరణార్థిగా పరిగణించాలని కోరుతూ అతను వేసిన తాజా పిటిషన్‌పై న్యాయ మూర్తులు దీపాంకర్ దత్తా, జస్టిస్ కె.వినోద్ చంద్రతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. శ్రీలంక జాతీయుడికి 2018లో విచారణ కోర్టు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద పదేళ్ల జైలు శిక్ష విధించింది. 2022లో మద్రాసు హైకోర్టు అతని జైలుశిక్షను ఏడేళ్లకు తగ్గించింది. శిక్ష పూర్తికాగానే దేశం విడిచి వెళ్లాలని, దేశం విడిచివెళ్లడానికి ముందు శరణార్థి శిబిరంలో ఉండాలని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా పిటిషనర్ తన వాదన వినిపించారు. వీసాతో తాను ఇండియా వచ్చానని, తన ప్రాణాలకు స్వదేశంలో ముప్పు ఉందని కోర్టుకు విన్నవించారు. తన భార్య, పిల్లలు ఇండియాలో స్థిరపడ్డారని, ఇప్పటికి తాను మూడేళ్లుగా నిర్బంధంలో ఉన్నానని, డిపోర్టేషన్ పక్రియ మొదలు కాలేదని చెప్పారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని శ్రీలంక వాసి పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరపు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.

## జడ్జీలందరికి సమానంగా పెన్షన్

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండటంపై ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఉద్యోగంలో చేరిన తేదీ, వారు అడిషనల్ జడ్జిలుగా రిటైర్ అయ్యారా, ఆ తర్వాత పర్మనెంట్ పోస్టులు ఇచ్చారా? అనే దానితో ప్రమేయం లేకుండా జడ్జిలందరికీ పూర్తి పెన్షన్ చెల్లించాలని జస్టిస్ అగస్టిన్ జార్జి అభిప్రాయపడ్డారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967